




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 15 శనివారం | ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 151

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## వీహెచ్‌కు కీలక పదవి

- పార్టీ పదవులపై సీఎం రేవంత్ కసరత్తు
- శాసనమండలి చైర్మన్ పదవి ఇచ్చే ఆలోచన
- 2 నెలల్లో ఖాళీ అవుతున్న ఎమ్మెల్యే కోటా నుంచి
- ఎమ్మెల్సీగా వీహెచ్ ఎంపిక..ఆ తర్వాత చైర్మన్ పదవి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రేవంత్ కసరత్తు చేస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ.. నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ నెలాఖరులో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇక.. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత పైన రాహుల్ గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వీహెచ్ కు కీలక పదవి ప్రకటనకు ముఖ్యమంత్రి సిద్దం అవుతున్నట్లు సమాచారం. రేవంత్ కసరత్తు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. పార్టీ సీనియర్లు ఇంకా కొందరికి ప్రాధాన్యత దక్కటం లేదు. ఈ అంశంపైన ఢిల్లీకి లేఖలు వెళ్లాయి. దీంతో, రాహుల్ గాంధీ పార్టీ సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వారికి పదవుల పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ కు కీలక పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. వీహెచ్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి పార్లమెంట్‌కు పోటీ చేయాలని భావించారు. కానీ, సామాజిక - క్షేత్ర స్థాయి పరిస్థితుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు. హైకమాండ్ సూచన ఇప్పుడు వీహెచ్‌కు కొత్త పదవిపైన కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవి వీహెచ్‌కు ఇవ్వటం పైన ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. రెండు నెలల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్యే కోటా నుంచి వీహెచ్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయనున్నారు. గతంలోనే వీహెచ్‌కు బీసీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించాలని రేవంత్ భావించారు. అందుకు వీహెచ్ అంగీకరించ లేదు. దీంతో, నిరంజన్‌కు ఆ పదవి ఖాయమైంది. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్‌గా ఎస్సీ వర్గానికి చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారు. మండలి ఛైర్మన్‌గా వీహెచ్‌కు ఇవ్వాలనేది తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం

## ట్రంప్-మోడీ చర్చలు విఫలం?



- అక్రమ వలసదారులపై మారని అమెరికా వైఖరి
- ప్రధాని మోదీతో చర్చల తర్వాత వెనక్కి తగ్గని ట్రంప్
- నేడు భారత్‌కు మరో అమెరికా మిలిటరీ విమానం
- విదేశీ వలసలపై భారత్, అమెరికా విధానాలు ఒక్కటేనన్న మోదీ

2

వాషింగ్టన్ డీసీ-నవభూమిబ్యూరో

ఆమెరికాలో అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేందుకు నో అంటున్నారు. అమెరికాలో మూడో అతిపెద్ద వలసదారుల జనాభా ఉన్న భారత్‌ను టార్గెట్ చేసుకుని ఇప్పటికే అరెస్టులు, స్వదేశానికి తరలింపులు కొనసాగిస్తున్న ట్రంప్.. ఇప్పుడు ప్రధాని మోడీతో నిన్న జరిగిన చర్చల తర్వాత కూడా వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో మరో అమెరికా మిలటరీ విమానం భారతీయులతో రేపు స్వదేశానికి రానుంది. అమెరికాలో అక్రమ వలసల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోడీకి డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పేసినట్లు తెలుస్తోంది. గత వారం అమృత్ సర్ కు భారతీయ వలసలతో కూడిన తొలి విమానం రాక ముందే ట్రంప్ కు తాను అమెరికా వచ్చి మాట్లాడతానని మోడీ చెప్పారు. అయితే మోడీ-ట్రంప్ మధ్య తాజాగా జరిగిన చర్చల్లో ఈ మేరకు పురోగతి ఏమీ లేదని తెలుస్తోంది. దీంతో మరో మారు భారతీయ వలసల్ని స్వదేశానికి పంపేందుకు ట్రంప్ విమానం సిద్ధం చేస్తున్నారు.

ట్రంప్‌తో భేటీలో వలసలపై మాట్లాడిన అంశాలపై ప్రధాని మోడీ బహిరంగంగా చెప్పకపోయినా ఫలితం మాత్రం లేదని అర్థమవుతోంది. దీంతో విదేశీ వలసలపై భారత్, అమెరికా విధానాలు ఒక్కటే అంటూ మోడీ సన్నాయి నొక్కులు నొక్కారు. ఈ నేపథ్యంలో భారతీయుల్ని స్వదేశానికి తరలింపు ఆగబోదని అర్ధమైపోయింది.

## బర్డ్ ఫ్లూ..భయాందోళన

- బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. తెలుగు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన చికెన్ అమ్మకాలు!
- కోళ్ల ఫారాల్లో లక్షల సంఖ్యలో మృత్యువాత పడుతున్న కోళ్లు
- ఏపీ,మహారాష్ట్ర నుంచి వచ్చే కోళ్ల వాహనాలు వెనక్కి
- తగ్గిన చికెన్ రేట్లు..అమ్మకాలు..మూసేస్తున్న షాపులు
- కొన్నాళ్ల పాటు చికెన్ తినొద్దని సర్కార్ హెచ్చరిక



2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వైరస్ భయాందోళనను కలిగిస్తోంది. కొన్ని వారాలుగా చాలా ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో కోళ్లకు వైరస్ సోకి పెద్ద ఎత్తున మృత్యువాత పడుతుండడంతో చికెన్ తినేందుకు ప్రజలు భయపడుతున్నారు. కోళ్ళ ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. బర్డ్ ఫ్లూ కారణంగా

## జయలలిత ఆస్తులు సర్కార్ స్వాధీనం

- 27 కేజీల బంగారం, 1116 కేజీల వెండి..భూమిపత్రాలు స్వాధీనం
- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో బెంగుళూరుకు తరలించిన ఆస్తులు
- ఖర్చుల కింద రూ.5 కోట్లు చెల్లించి ఆభరణాలు తీసుకెళ్లొచ్చన్న కోర్టు
- కట్టుదిట్టమైన భద్రతా చర్యల మధ్య జయలలిత ఆస్తుల తరలింపు

2



చెన్నై-నవభూమిబ్యూరో

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో స్వాధీనం చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన అన్ని ఆభరణాలు, భూమి పత్రాలను ఈ రోజు(శుక్రవారం) తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించిన ఆస్తులలో 27 కిలోల బంగారం, 1116 కిలోల వెండి, భూమి పత్రాలు ఉన్నాయి. జయలలిత నుంచి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో స్వాధీనం చేసుకున్న ఆస్తులను దర్యాప్తు సమయంలో కర్ణాటక శాసనసభ ఖజానాలో భద్రపరిచారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం వద్ద ఉన్న జయలలిత ఆభరణాలు, ఆస్తులను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని కోరుతూ బెంగళూరులోని ప్రత్యేక కోర్టులో కేసు దాఖలైంది. ఈ కేసులో కర్ణాటక ప్రభుత్వానికి చట్టపరమైన ఖర్చులుగా రూ.5కోట్లు చెల్లించిన తర్వాత ఆభరణాలను తిరిగి తీసుకోవచ్చని కోర్టు గత సంవత్సరం తీర్పు ఇచ్చింది. దీపక్, దీపల కేసులు ఇలా.. ఇదిలా ఉండగా.. జయలలిత సోదరుడు జయకుమార్ కుమారుడు దీపక్, కుమార్తె దీప ఆ ఆస్తులు తమవేనని కర్ణాటక హైకోర్టులో కేసు వేశారు. ఫలితంగా బెంగళూరు ప్రత్యేక కోర్టు ఆదేశంపై మధ్యంతర స్టే విధించబడింది. ఈ కేసు హైకోర్టు విచారణలో ఉండగా.. జనవరి 13న కర్ణాటక హైకోర్టు దీపక్, దీపల పిటిషన్లను తిరస్కరించింది. అనంతరం జనవరి 29న బెంగళూరు ప్రత్యేక కోర్టు జయలలితకు చెందిన అన్ని ఆభరణాలు, భూమి పత్రాలు, ఇతర వస్తువులను ఫిబ్రవరి 14, 15 తేదీల్లో

## తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో రూ.21 కోట్లకు పైగా టోకరా

- ప్రకటనల ప్రదర్శనకు టీజీఎస్‌ఆర్టీసీతో 'గో రూరల్ ఇండియా' సంస్థ ఒప్పందం
- సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తించిన ఈడీ
- రూ.6.47 కోట్ల స్థిరాస్తులను జప్తు చేసిన ఈడీ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ ఆర్టీసీకి ప్రకటనల పేరుతో 'గో రూరల్ ఇండియా' అనే సంస్థ కోట్లాది రూపాయల మేర టోకరా వేసినట్టు వెల్లడైంది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ 'గో రూరల్ ఇండియా'కు చెందిన రూ.6.47 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. బస్సులపై ప్రకటనల ప్రదర్శనకు టీజీఎస్‌ఆర్టీసీతో 'గో రూరల్ ఇండియా' ఒప్పందం కుదుర్చుకుంది.కానీ ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వలేదని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వకుండా వివిధ అనుబంధ కంపెనీల ద్వారా వ్యాపారం నిర్వహించినట్లు ఈడీ గుర్తించింది. ప్రకటనల పేరుతో ఎంతోమంది కష్టమర్ల నుండి వచ్చిన డబ్బులను సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లుగా ఈడీ విచారణలో వెల్లడైంది. టీజీఎస్ ఆర్టీసీకి ఇవ్వాల్సిన రూ.21.72 కోట్ల బకాయిలను చెల్లించకుండా తమ అనుబంధ సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు ఈడీ తేల్చింది.

## 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు

- విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్
- విద్యాశాఖ అధికారులతో సీఎం సమీక్షా సమావేశం
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం ఆయా నియోజకవర్గాల్లో అనువైన స్థలాల పరిశీలన
- స్థల సేకరణ పూర్తయిన ప్రాంతాల్లో పనులు షురూ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం ఆయా నియోజకవర్గాల్లో అనువైన స్థలాలను పరిశీలించాలని విద్యా శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. స్థలాల సేకరణతో పాటు ఇతర వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. వంద నియోజకవర్గాల్లో నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసే లా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపు పూర్తయితే.. ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచనలు చేశారు. స్కూళ్లకు కేటాయించిన స్థలాలు అనువైనవా లేదా అని సర్వే చేయించాలని

## చట్టానికి, న్యాయానికి చోటు లేదు

- వల్లభనేని వంశీ అరెస్టుపై స్పందించిన మాజీ సీఎం జగన్
- టీడీపీ నేతలు ఒత్తిడి తెచ్చి,తప్పుడు కేసు పెట్టించారని జడ్జి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చాడు
- తమ తప్పులు బయటపడుతున్నాయని చంద్రబాబు దుర్మార్గాలు
- వంశీ భద్రతకు ముప్పువాటిల్లితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి

2



విజయవాడ-నవభూమిబ్యూరో

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పందించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టానికి, న్యాయానికి చోటు లేకుండా పోయిందని విమర్శలు గుప్పించారు. తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమన్నారు. అలానే గన్నవరం కేసులో తనపై టీడీపీ వారు ఒత్తిడి తెచ్చి, తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చారని గుర్తు చేశారు. అధికార పార్టీ కుట్రను బట్టబయలు చేస్తే.. తమ బండారం బయటపడిందని , తమ తప్పులు బయటకు వస్తున్నాయని తట్టుకోలేక, దాన్నికూడా మార్చేయడానికి చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్టు? అని ప్రశ్నించారు. వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబం పైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా? అని ఫైర్ అయ్యారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా? మీ కక్షలు తీర్చుకోవడానికి ఇన్నిరకాలుగా వ్యవస్థలను వాడుకుని దుర్మార్గాలు చేస్తారా? అని మండి పడ్డారు జగన్. సుప్రీం ఆదేశాలతో దిగువ కోర్టు ఈ కేసును విచారిస్తోంది. అలాంటప్పుడు పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటికి వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరికి జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తుండడం అధికార దుర్వినియోగం కాదా?

## మోడీ పుట్టుకతో బీసీ కాదు

- కన్వర్టెడ్ బీసీ - సీఎం రేవంత్
- గుజరాత్ సీఎం అయ్యాక మోదీ తన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు
- సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ
- వ్యక్తిగతంగా మోదీ అగ్రకులానికి చెందిన వ్యక్తి
- తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన సీఎం రేవంత్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని.. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారని ఆరోపించారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోడీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం ప్రసంగించారు. ముఖ్యమంత్రి చేసిన ఈ కామెంట్స్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అలానే త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చామని రేవంత్ రెడ్డి చెప్పారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆదర్శం నిలబెట్టేందుకు తాను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని తెలిపారు. తాను ఆఖరి రెడ్డి సీఎంను అయినా పర్వాలేదని.. తమ నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నని వ్యాఖ్యానించారు. కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని వెల్లడించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని సూచించారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని

## భార్యతో దురుసుగా ప్రవర్తిస్తే అండమాన్ జైలుకే

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు 2


విజయవాడ-నవభూమిబ్యూరో

దేశవ్యాప్తంగా వివిధ కోర్టులలో గృహ హింస, విడాకులకు సంబంధించిన అనేక కేసులు వస్తున్నాయి. కానీ సర్వత్రా చర్చనీయాంశమవుతున్న గృహ హింస కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. గృహ హింసను ఎదుర్కొంటున్న భార్య సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ జంటను తిరిగి కలిపే ప్రయత్నంలో భాగంగా కోర్టు భర్తను హెచ్చరించింది.అతను తన భార్యతో దురుసుగా ప్రవర్తిస్తే.. అతడిని దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన అండమాన్ జైలుకు పంపుతామని, ఏ కోర్టు కూడా

## ఇండియా టుడే సర్వేలో చంద్రబాబుకు 4వ స్థానం

- జాతీయస్థాయిలో ఉత్తమ సీఎం సర్వే
- చంద్రబాబు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చారన్న మంత్రి

2



విజయవాడ-నవభూమిబ్యూరో


ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి ఆసక్తికర అంశం వెల్లడించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ సీఎంల జాబితాలో చంద్రబాబుకు 4వ స్థానం లభించిందని తెలిపారు. ప్రముఖ మీడియా సంస్థ ఇండియా టుడే ఈ సర్వే నిర్వహించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని పార్థసారథి స్పష్టం చేశారు. చంద్రబాబుపై

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
శనివారం
15 । ఫిబ్రవరి । 2025



## వామ్మో.. ఈ చికెన్ తింటే ఇక అంతే..

**హైదరాబాద్-నవభూమి:**ఓవైపు బర్డ్ ఫ్లూ భయం వెంటాడుతుంటే.. మరోవైపు పాడైపోయిన చికెన్ కలవరానికి గురిచేస్తోంది. తాజాగా, హైదరాబాద్‌లో భారీగా కుళ్లిన చికెన్ బయటపడటం కలకలం రేపుతోంది. ఆరోగ్య, ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని బేగంపేట అన్నానగర్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. .స్థానికంగా పలు చికెన్ సెంటర్లలో కుళ్లిన చికెన్ విక్రయిస్తున్నారనే సమాచారంతో మెరుపు దాడులు చేపట్టగా.. రెండు షాపుల్లో ఏకంగా 600 కిలోల చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు.. అక్కడ ఎక్కువ రోజులు నిల్వ చేసిన మాంసాన్ని మద్యం షాపులు, బార్లకు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రెండు షాపుల్లో స్వాధీనం చేసుకున్న చికెన్ నిల్వలను డెయిరీ ఫాం రోడ్డులోని ట్రెంచింగ్ గ్రౌండ్ దగ్గర గొయ్యి తీసి పాతిపెట్టినట్లు బోర్డు హెల్త్ విభాగం సూపరింటెండెంట్ తెలిపారు.. చికెన్ షాపులు నిర్వహిస్తున్న యజమానులకు నోటీసులు జారీ చేశామని.. షాపుల్ని సీజ్ చేస్తామన్నారు.



## బ్యాంకర్లకు మంత్రి తుమ్మల చురకలు.. ఎందుకంటే..?



**హైదరాబాద్-నవభూమి:**తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరుపై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోదకండ మండలం రైతు ఇంటి గేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును ఆయన తప్పు పట్టారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు.

**పేపర్లో చూశా..**

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు.

**వారిని ఏం చేస్తున్నారు?**

అయితే మరి వేల కోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు.

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రణీత్‌రావుకు బిగ్ రిలీఫ్..



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు బెయిల్ మంజూరు అయ్యింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్ రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. కాగా.. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు.

**సోమిరెడ్డిపై అక్రమ కేసు.. అసలు విషయమిదే..**

అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్ వాసులకు బిగ్ అలర్ట్.. ఆరోజున గోదావరి జలాలు బంద్

**హైదరాబాద్-నవభూమి:** నగర దాహార్తి తీర్చడంలో కీలకమైన గోదావరి జలాల సరఫరా ఫిబ్రవరి 17న నిలిచిపోనున్నట్లు హైదరాబాద్ వాటర్ సప్లై బోర్డు అధికారులు తెలిపారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్-1లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద మరమ్మతుల కారణంగా నీటి సరఫరా ఆగిపోనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈనెల 17న ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఉదయం 6 గంటల వరకూ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించాలంటూ వాటర్ సప్లై బోర్డ్ అధికారులు ఓ ప్రకటన జారీ చేశారు.ఓ అండ్ ఎం డివిజన్-6: ఎస్ఆర్ నగర్, సనత్ నగర్, బోరబండ, ఎస్పీఆర్ హిల్స్, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, వెంగల్‌రావు నగర్, ఎల్లారెడ్డిగూడ, సోమాజిగూడ, ఫతేనగర్ఓ అండ్ ఎం డివిజన్-9: కూకట్‌పల్లి, భాగ్యనగర్, వివేకానంద నగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్ నగర్, మోతీనగర్, గాయత్రీనగర్, బాబా నగర్, కేపీహెచ్‌బీ, బాలాజీ నగర్, హస్మత్ పేట్

ఓ అండ్ ఎం డివిజన్-12: చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్ నగర్, గాజులరామరం, సూరారం, ఆదర్శ్ నగర్, భగత్ సింగ్ నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ

ఓ అండ్ ఎం డివిజన్-13: అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్, వెంకటాపురం, మాచ బొల్లారం, డిఫెన్స్ కాలనీ, వాజ్‌పేయి నగర్, యాప్రాల్, చాణక్యపురి, గౌతమ్ నగర్, సాయినాథపురం

ఓ అండ్ ఎం డివిజన్-14: చర్లపల్లి, సాయిబాబా నగర్, రాధిక

ఓ అండ్ ఎమ్ డివిజన్-15: కొండాపూర్, డోయన్స్, మాదాపూర్ (ఎంపిక చేసిన ప్రాంతాలలో)

ఓ అండ్ ఎం డివిజన్-17: హఫీజ్ పేట్, మియాపూర్

ఓ అండ్ ఎం డివిజన్-21: కోంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూముకుంట, జవహర్ నగర్, దమ్మాయ్ గూడ, నాగారం

ఓ అండ్ ఎం డివిజన్-22: నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్, గండి మైసమ్మ, తెల్లాపూర్, బొల్లారం

## రేవంత్ రెడ్డి సర్కార్ ఉగాది కానుక.. రేషన్ కార్డు ఉన్నవారందరికీ



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో హామీని నెరవేర్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రేషన్ కార్డులు ఉన్నవారందరికీ సన్నబియ్యం పంపిణీ చేసేందుకు చకచకా ఏర్పాట్లు చేస్తోంది పౌరసరఫరా శాఖ. ఉగాది పండుగ సందర్భంగా.. సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు.. పంపిణీ చేసేందుకు సన్నబియ్యాన్ని ఇప్పటికే సమకూర్చినట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో పండుగలాంటి శుభవార్త వినిపించనుంది. ఉగాది పండుగ సందర్భంగా ప్రభుత్వం కానుక అందించనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. కాగా.. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు మరో హామీని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం.. రేషన్ కార్డు ఉన్నవారందరికీ.. సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాగా.. ఉగాది పండుగ నుంచే సన్నబియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు చక చకా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందుకు గానూ.. 4.59 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని సిద్ధం చేసినట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. దీంతో.. ఉగాది పండుగ సందర్భంగా.. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా.. ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.సంక్రాంతి పండుగకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పలు కారణాల వల్ల వాయిదా వేసింది. కాగా.. ఇప్పుడు ఉగాది పండుగ కానుకగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించగా.. అది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వం చెప్తోంది. అయితే.. ప్రభుత్వం పంపిణీ చేయనున్న ఈ సన్నబియ్యం.. పాత రేషన్ కార్డు దారులకే ఇస్తుందా.. లేక కొత్త రేషన్ కార్డులు వచ్చిన తర్వాత వాళ్లకు కూడా కలిసి ఇస్తుందా అన్నది తెలియాల్సి ఉంది.

అయితే.. కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల విషయంలో ప్రజలు ఇప్పటికే మీ-సేవా కేంద్రాల ముందు బారులు తీరుతున్నారు. కాగా.. ఇప్పటికే కొంత మంది అర్హుల జాబితాను సిద్ధం చేసిన ప్రభుత్వం.. మరి వారికి కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు మంజూరు చేస్తుందన్నది కూడా ఇంకా క్లారిటీ రావాల్సిం ఉండగా.. కొత్తగా దరఖాస్తు చేసుకుంటున్న వారికి ఎప్పుడు వస్తాయనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో.. ఈ సన్నబియ్యం పంపిణీ ప్రక్రియపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి.

## కేసీఆర్ ఫ్యామిలీ గురించి బ్రహ్మానందం ఇలా మాట్లాడారా..?



**హైదరాబాద్-నవభూమి:**బ్రహ్మానందం.. ఈ పేరు వినగానే తెలుగు వారి ముఖాలు ఆనందంతో విచ్చుకుంటాయి. సినిమాల్లో కామెడీతో ఆయన ఎంత ఫేమస్ అయ్యారో.. ఇప్పుడు సినిమాలు తగ్గించిన తర్వాత కూడా ఈ మీమ్స్ గాడ్ సోషల్ మీడియా ద్వారా ప్రతి రోజూ తెలుగు వారిని నవ్విస్తూనే ఉన్నాడు. తెలుగు ప్రజల జీవితాలో విడదీయరాని అనుబంధం ఏర్పరుచుకున్న బ్రహ్మానందం తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయ నాయకుల గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. అవేంటో చూద్దాం..

**క్లెయిమ్ ఏంటి..?**

'కేసీఆర్ ఫ్యామిలీ గురించి బ్రహ్మానందం మాటల్లో' అనే క్యాప్షన్‌తో 14 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియోను ఖట్టర్ కాంగ్రెస్ అనే ఎక్స్ పేజీలో ఫిబ్రవరి 14న పోస్టు చేశారు. 'రాజకీయ నాయకుడు వచ్చేసి ఉపన్యాసం ఇచ్చేస్తే మనోళ్లందరూ వెళ్లిపోయి.. కుర్రాళ్లందరూ తగలబెట్టేసి.. అది చేసి ఇది చేసి.. కిరసనాయిలు పోసేసి.. వాళ్లను అలా రెచ్చగొడతాడు. వాడు మాత్రం వాడి పొజిషన్, వాడి చుట్టూ మంత్రుల పొజిషన్‌తో హ్యాపీగా ఉంటాడు' అంటూ బ్రహ్మానందం మాట్లాడటాన్ని ఈ వీడియోలో చూడొచ్చు. దీనిపైన ప్లే అవుతున్న వీడియోలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని కాల్చుకున్న శ్రీకాంతా చారిని, కేసీఆర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను చూడొచ్చు.కాపలా కుక్క అనే ఎక్స్ ఖాతా నుంచి కూడ 'మా దొంగ డ్రామడు అగ్గిపెట్టె హరిష్ ల గురించి బాగా చెప్పాడు..!' అనే క్యాప్షన్‌తో ఫిబ్రవరి 14న ఈ వీడియోను పోస్టు చేశారు.

**వాస్తవమేంటి..?**

బ్రహ్మానందం ఏ సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారు.. ఎవరిని ఉద్దేశించి ఇలా మాట్లాడారు అనేది తెలుసుకోవడం కోసం సజగ్ టీమ్ ప్రయత్నించింది. దీని కోసం యూట్యూబ్‌లో బ్రహ్మానందం అని ఇంగ్లిష్‌లో సెర్చ్ చేయగా.. 'రా టాక్స్ విత్ వీకే' అనే ఛానెల్‌కు బ్రహ్మానందం ఇచ్చిన ఇంటర్వ్యూ కనిపించింది.1 గంట 27 నిమిషాలకుపైగా ఉన్న ఈ ఇంటర్వ్యూలో చాలా అంశాల గురించి బ్రహ్మానందం మాట్లాడారు. బ్రహ్మానందాన్ని ఇంటర్వ్యూ చేసిన వంశీ.. తమ వ్యూయర్స్‌లో ఎక్కువ మంది 15 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్కులు ఉన్నారని.. వారి కోసం ఏదైనా సలహా ఇవ్వాలని కోరతాడు. ఈ వీడియోలో 1 గంట 1 నిమిషం తర్వాత ఈ భాగాన్ని చూడొచ్చు.దానికి బ్రహ్మానందం బదులిస్తూ.. సలహాలు ఇవ్వడమనేది బేసిక్‌గా మానేయాలన్నారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. 15-30 ఏళ్ల మధ్య వాళ్లు వినడం లేదు.. వాళ్లు వేరే ఆలోచనలో ఉంటున్నారంటూ నీ అసమర్థతను నువ్వు పెంచి పోషించడం కంటే.. వాళ్లకు అర్థమయ్యేటట్టు చెప్పాలి. అప్పుడు వాళ్లు వినడమా వినకపోవడమా అనేది నీ సక్సెస్ రేట్‌ను బట్టి ఉంటుంది. చెప్పేది అందంగా చెప్పాలి అంటూ మాట్లాడారు. ఈ క్రమంలోనే రాజకీయ నాయకుడి ప్రస్తావన తీసుకొచ్చిన బ్రహ్మానందం.. "చంద్రుడు తన వెన్నెల ఉపన్యాసాలతో సముద్ర తరంగాలను రెచ్చగొడతాడు. కానీ తను మాత్రం తన తారలను చుట్టూ పెట్టుకొని ఆనందంగా ఉంటాడు. రాజకీయ నాయకుడు ఒక ఉపన్యాసం ఇస్తే.. కుర్రాళ్లు రెచ్చిపోయి తగలబెట్టేసి అది చేసి ఇది చేసి.. కిరసనాయిలు పోసుకొని.. వాళ్లను అలా రెచ్చగొడతాడు. వాడు మాత్రం మంత్రులతో హ్యాపీగా ఉంటాడు" అని మాట్లాడారు.దీనికి ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి అబ్బా అంటే.. 'అబ్బా ఆహ్.. అన్నావ్ కదా.. ఈ రెండు ఎక్స్‌ప్రెషన్లను వాళ్ల నుంచి ఎక్స్‌పెక్ట్ చేయొచ్చు. వాళ్లను మనం ఎడ్యుకేట్ చేయగలిగితే కొందరైనా వినేటట్టు చేయొచ్చు. వాళ్లు వినేటట్టు, కన్విన్స్ అయ్యేట్టు చెప్పలేకపోవడం మన అసమర్థత కానీ.. వాళ్లు వినడం లేదని వాళ్ల మీద తోయడం అనేది మన చేతగానితనం 'అని బ్రహ్మానందం వ్యాఖ్యానించారు.ఇదంతా వదిలేసి కేవలం రాజకీయ నాయకుడు ఉపన్యాసం ఇస్తే.. కుర్రాళ్లు రెచ్చిపోయి.. అనే పార్ట్‌ను మాత్రమే కట్ చేసి కేసీఆర్‌ను ఆయన ఫ్యామిలీని టార్గెట్ చేసేలా పోస్టు చేస్తున్నారు.

# బర్డ్ ఫ్లూ..భయాందోళన

**(1వపేజీ తరువాయి)**చికెన్ ధరలు భారీగా తగ్గినా.. భయంతో చాలా వరకు చికెన్ తినేందుకు ఇష్టపడడం లేదు. సోషల్ మీడియా లో వీడియోలు వైరల్ కావడంతో హైదరాబాద్ చికెన్ అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో ప్రజలు మటన్, చేపల వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మటన, చేపలకు భారీగా గిరాకీ పెరిగిపోయింది. తెలంగాణ ప్రభుత్వం అలర్ట్.. పెద్ద ఎత్తున కోళ్లు మృత్యువాత పడుతుండడం తో తెలంగాణ సర్కారు అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. నాణ్యతగా లేని చికెన్ విక్రయి స్తున్న వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ విభాగం కొరడా ను ఝులిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు చేపడుతున్నారు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పటాన్ చెరులోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఫుడ్ సేఫ్టీ అధికా రులు దాడులు నిర్వహించారు. ఇన్ స్టా హాట్ ఫుడ్స్, రాజ్ కుమార్ రోలర్ ఫ్లోర్ మిల్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని అధికా రులు తేల్చారు. గడువు ముగిసిన మెంతులు, ఆవాలను వాడుతున్నారని.. ప్రాసెసింగ్ యూనిట్‌లో బొద్దింకలు, పురుగులు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. మరోవైపు రసూల్ పురాలోని అన్నా నగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీలు పలు షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడినట్లు తెలిసింది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్ ను చూసి అధికారులు షాక్ అయ్యారు. వ్యాపారులపై కేసు నమోదు చేసిన అధికారులు.. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ ఏపీలో బర్డ్ ఫ్లూ సోకి 5 లక్షలకు పైగా కోళ్లు మృత్యువాత పడినట్లు ఆ రాష్ట్ర సర్కారు పేర్కొంది. దీంతో ఏపీలోని పలు జిల్లాల్లో చికెన్ తినడాన్ని నిషేధించారు. ఈ క్రమంలో ఏపీలో చికెన్ విక్రయాలు సగానికి పైగా తగ్గిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. ఫారాల్లో పెంచుతున్న కోళ్లు ఎక్కువగా బర్డ్ ఫ్లూ సోకి మరణిస్తున్నాయి. బర్డ్ ఫ్లూ సాధారణంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. కోళ్ల నుంచి అధికంగా వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి. బర్డ్ ఫ్లూ సోకిన జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువ సేపు ఉన్నా ఇది వస్తుంది. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశాలు ఉన్నాయి. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. ఉడికి ఉడకని చికెన్ తిన్నా వ్యాపించే అవకాశాలు ఉన్నాయి. అందుకే బర్డ్ ఫ్లూ కొన్ని రోజుల పాటు చికెన్ తినకపోవడమే మంచిదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# జయలలిత ఆస్తులు సర్కార్ స్వాధీనం

**(1వపేజీ తరువాయి)**తమిళనాడు అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ఆదేశించింది. జస్టిస్ మోహన్ తన తీర్పులో.. "తమిళనాడు ప్రభుత్వం తగిన పోలీసు రక్షణతో వచ్చి ఆభరణాలతో నిండిన ఇనుప పెట్టెను తీసుకువెళ్లాలి."అని ఆదేశించారు. ఇది ప్రమాదమా ? కట్టుదిట్టమైన భద్రత, వీడియోగ్రఫీ ఈ క్రమంలో ఆస్తులను కోర్టు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విలువైన వస్తువులను స్వీకరించడానికి తమిళనాడు హోంశాఖ సంయుక్త కార్యదర్శి కోర్టుకు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ట్రెజరీ అధికారులు ఆస్తులను జాగ్రత్తగా అప్పగించారు. ఆ ఆస్తులకు సంబంధించిన రికార్డులను నమోదు చేసే మొత్తం ప్రక్రియను తమిళనాడు అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. ఈ మొత్తం ప్రక్రియ ఒక మూసి ఉన్న గదిలో జరిగింది. చట్టపరమైన విధానాలను అనుసరించి విలువైన వస్తువులను అధికారికంగా తమిళనాడు అధికారులకు అప్పగించారు. దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకున్న జయలలిత ఆస్తులు ఇవే.. లిబంగారం-27 కిలోల 558 గ్రాముల ఆభరణాలు లివెండి-1116 కిలోలు లి1526 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలు కేసు వివరాలు ఇలా.. మాజీ ముఖ్యమంత్రి జయలలిత దీర్ఘకాలిక అనారోగ్యంతో 2016 డిసెంబర్ 5న మరణించారు. జయలలిత తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్న 1991-1996 కాలంలో ఆమెపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదైందనే సంగతి తెలిసిందే. ఆమె ఆదాయానికి మించి సంపదను కూడబెట్టారని ఆరోపణలు వచ్చాయి. ఆమె అప్పట్లో దాదాపు రూ.67 కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసును అవినీతి నిరోధక చట్టం, 1988 కింద నమోదు చేశారు. ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ), ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు చేశాయి. 2014 సెప్టెంబర్ 27న బెంగళూరులోని ప్రత్యేక కోర్టు జయలలితను దోషిగా నిర్ధారించి ఆమెకు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది. ఆ నిర్ణయం తర్వాత ఆమె సీఎం పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కానీ మే 2015లో కర్ణాటక హైకోర్టు ఆమెను నిర్దోషిగా విడుదల చేసింది.

## వీహెచ్‌కు కీలక పదవి

**(1వపేజీ తరువాయి)**పైన ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. వీహెచ్ కు పదవి శాసనమండలి ఛైర్మన్ పదవితో పాటుగా వీహెచ్ కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ ఛైర్మన్ గా నియమించే అంశం పైన చర్చ జరుగుతోంది. తెలంగాణలో కుల గణన తరువాత కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాల పైన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా పార్టీకి తొలి నుంచి అంకిత భావంతో పని చేస్తున్న బీసీ నేతలకు పదవులు ఇవ్వాలని తాజాగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీహెచ్ తో పాటుగా పార్టీలో పలు కీలక పదవుల ను బీసీ నేతలకు ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ పదవి సైతం బీసీ వర్గానికి కేటాయించిన అధినాయకత్వం.. త్వరలోనే కీలక నిర్ణయాలు ప్రకటించేందుకు సిద్ధం అవుతోంది.

## 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో

**(1వపేజీ తరువాయి)**సూచించారు. ఒకవేళ కేటాయించిన స్థలాలు అనువుగా లేకపోతే మరో చోట కేటాయించాలని అన్నారు. ఆయా జిల్లాలలకో చెందిన కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన స్థలాల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన పూర్తి నివేదికను వారం రోజుల్లోగా విద్యాశాఖ అధికారులకు అందజేయాలని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## మోడీ పుట్టుకతో బీసీ కాదు

**(1వపేజీ తరువాయి)**పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోడీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చని వివరించారు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టుకు కూడా చెప్పొచ్చు అన్నారు. కుల గణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక అంతకు ముందు యూత్ కాంగ్రెస్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆ సభలో మాట్లాడుతూ.. పదవులు రావొచ్చు రాకపోవచ్చు కానీ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు.మాజీ సీఎం కేసీఆర్ గట్టిగా కొడతానంటూ చేస్తున్న కామెంట్స్ పై సైతం రేవంత్ సెటైర్లు వేశారు. ముందుగా కొడితే గట్టిగా కేటీఆర్ ను కొట్టాలని.. పిచ్చి మాటలు మాట్లాడే కేటీఆర్ ను కంట్రోల్ చేయాలని సూచించారు. కేసీఆర్ వద్ద లారీల కొద్ది డబ్బులు ఉన్నాయని.. ఆయన ఎందుకు ఓడిపోయారో అందరికీ తెలుసన్నారు. కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రానికి తెచ్చింది జీరో అంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు తెలంగాణ ప్రజలు కూడా పన్ను చెల్లిస్తున్నారని.. ఆ విషయాన్ని కేంద్రం గుర్తుతెచ్చుకోవాలన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు బుగ్గకార్లలో తిరగడం కాదని తెలంగాణ కోసం ఏమి తెచ్చారో చెప్పాలన్నారు. త్వరలో కేంద్రం పై పోరాటానికి కార్యాచరణ ఉంటుందని, అందుకు యూత్ కాంగ్రెస్ సిద్ధంగా ఉండాలని సీఎం పిలుపునిచ్చారు.

## ట్రంప్-మోడీ చర్చలు విఫలం?

**(1వపేజీ తరువాయి)**అన్నట్లుగానే ట్రంప్ మరో రెండు విమానాల్లో భారతీయుల్ని వెనక్కి పంపేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఓ విమానం రేపు మరోసారి అమృత్ సర్ లోనే ల్యాండ్ కానుంది. ఇందులో 119 మంది ఉన్నట్లు సమాచారం. మరో విమానం కూడా ఎల్లుండి భారత్ కు వచ్చే అవకాశాలున్నాయి.

ఇప్పటికే తొలి విమానం గతవారం టెక్సాస్ నుంచి బయలుదేరి 104 మంది భారతీయులతో అమృత్ సర్ చేరుకుంది. ఇందులో వచ్చిన వారు కాళ్లకు, చేతులకు బేడీలతో కనిపించారు. దీనిపై పార్లమెంట్ లో సైతం అధికార, విపక్షాల మధ్య రాజకీయ యుద్ధం సాగుతోంది. ఇలాంటి సమయంలో రేపు మరో విమానం భారత్ కు వస్తే అందులో ఉన్న వారు ఎలా ఉండబోతున్నారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. అయితే వీరి పరిస్థితి ఎలా ఉన్నా భారత్ కు మాత్రం ఇలా అమెరికన్ విమానాల రాక మాత్రం కొనసాగడం తప్పేలా లేదు.

## చట్టానికి, న్యాయానికి చోటు లేదు

**(1వపేజీ తరువాయి)**అంటూ జగన్ క్వశ్చన్ చేశారు. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నాని జగన్ రాసుకొచ్చారు. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్లమంది ప్రజలు చూశారన్నారు. తప్పులు చేసిన వారిపై చర్య తీసుకోమని కోరితే.. పోలీసులు ఎదురు కేసులు పెట్టి అన్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్-6, సహా ఇచ్చిన 143 హామీలు నిలబెట్టుకోలేక పోతున్నారన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి తమ పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులకు దిగుతున్నారన్నారు జగన్. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## భార్యతో దురుసుగా ప్రవర్తిస్తే

**(1వపేజీ తరువాయి)**అతనికి బెయిల్ మంజూరు చేయదని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో భర్త మంచి ప్రవర్తనకు సంబంధించిన అఫిడవిట్ కూడా దాఖలు చేశాడు. ఉత్తరప్రదేశ్ లోని మహారాజ్ గంజ్ కు చెందిన మహిళకు సంబంధించిన గృహ హింస కేసును సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ ఎన్కే సింగ్ లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ నేపథ్యంలో తాను, తన భర్త కలిసి ఉన్నప్పుడు తాను ఎలా హింసించబడ్డానో ఆ మహిళ చెప్పింది. తన భర్తతో కలిసి జీవించడం తనకు ఇష్టం లేదని ఆమె ధర్మాసనం ముందు చెప్పింది. కోర్టులో ఆ మహిళ మాట్లాడుతూ.. తన భర్త తన దహనం చేసి చంపడానికి కూడా ప్రయత్నించాడని.. కానీ ఇతరుల జోక్యంతో కాను రక్షించబడ్డానని చెప్పింది. మళ్లీ తన భర్తతో వెళ్తే.. నన్ను చంపేస్తాడని.. అప్పుడు కోర్టు ఏం చేస్తుంది.. నా ఇద్దరు చిన్నపిల్లలను ఎవరు చూసుకుంటారని.. ఆ మహిళ న్యాయమూర్తిని ప్రశ్నించింది.


## ఇండియా టుడే సర్వేలో

**(1వపేజీ తరువాయి)**పెట్టుబడిదారులకు అపారమైన నమ్మకం అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పట్టాలెక్కించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. యువతకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి వివరించారు.

### మహా కుంభమేళాకు 50 కోట్లు దాటిన భక్తులు...

**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు ఇప్పటి వరకు వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. భారత్, చైనా మినహా మిగిలిన ప్రపంచ దేశాల జనాభాను దాటేసినట్లు తెలిపింది.

కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువ అని తెలిపింది.



## కమల్‌హాసన్‌తో ఉప ముఖ్యమంత్రి భేటీ..



**చెన్నై- నవభూమి:** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) అధ్యక్షుడు కమల్‌హాసన్)తో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి గురువారం భేటీ అయ్యారు. డీఎంకే కూటమిలో భాగస్వామ్యం వహిస్తున్న ఎంఎన్‌ఎంకు ఒక రాజ్యసభ స్థానం ఇవ్వాలని డీఎంకే నిర్ణయించిన విషయం తెలిసిందే. దేవాదాయ శాఖామంత్రి పీకే శేఖర్‌బాబు మంగళవారం రాత్రి ఆళ్వార్‌పేటలోని ఎంఎన్‌ఎం కార్యాలయానికి వెళ్లి కమల్‌తో సమావేశమైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కమల్‌తో సమావేశమైనట్లు డిప్యూటీ సీఎం ఉదయనిధి తన ఎక్స్‌పేజీలో పోస్ట్ చేశారు.
తాను కమల్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నానని, ఆయన తనను సాదరంగా ఆహ్వానించారని, సినిమా, రాజకీయ రంగాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా డీఎంకే కూటమి తరపున కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లడం ఖాయమైనట్లు స్పష్టమైంది. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం తరపున కమల్ డీఎంకేకు మద్దతు ప్రకటించడంతో పాటు పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. డీఎంకే కూటమికి మద్దతుగా నిలిచి విజయానికి కారణమైన కమల్‌ను పెద్దల సభకు పంపిస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి స్టాలిన్ ఇచ్చిన హామీ త్వరలో నెరవేరనుంది.

## బీజేపీ రాష్ట్ర చీఫ్ శపథం.. ఆ కార్యాలయాన్ని కూల్చేదాకా వుంటా

**చెన్నై-నవభూమి:** పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా లేకపోయినా డీఎంకే ప్రధాన కార్యాలయమైన అన్నా అరివాలయం కూల్చివేసేంత వరకు తాను రాష్ట్రంలోనే ఉంటానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై శపథం చేశారు. ఈ వ్యాఖ్యలపై డీఎంకే నేతలంతా మండిపడ్డారు. తిరువాన్మియూరులో కేంద్ర బడ్జెట్ అంశాలపై జరిగిన ప్రచార సభలో అన్నామలై మాట్లాడుతూ. 2026 ఎన్నికల తర్వాత అవినీతికి పాల్పడిన డీఎంకే నేతలంతా జైలుకెళ్లటాన్ని కూడా తాను కళ్ళారా చూస్తానన్నారు.సీఎం స్టాలిన్ వెళ్లే ప్రతిచోటా కేంద్ర బడ్జెట్ గురించే మాట్లాడుతున్నారని, డీఎంకే ఎంపీలు పార్లమెంట్‌లో నిధుల కోసం మాట్లాడకుండా ఇతర రాష్ట్రాల గురించి మాట్లాడుతున్నారని, ఓ ఎంపీ పార్లమెంట్‌లో సంస్కృతంలో అనువాద పరికరాన్ని ఎందుకు ఏర్పాటు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేయటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర గవర్నర్, తాను పదవుల్లోనే కొనసాగాలని కోరుకుంటానని సీఎం స్టాలిన్ యెద్దేవా చేయడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు.బీజేపీ నేత అన్నామలై విమర్శలపై డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్‌ఎస్ భారతి తీవ్రంగా ఖండించారు. గతంలో అరివాలయాన్ని కూల్చివేస్తామంటూ శపథాలు చేసిన నేతలంతా మట్టికొట్టుకుపోయారని, ఆ కోవలోనే అన్నామలై డీఎంకే ప్రధాన కార్యాలయం గురించి అనవసరంగా ప్రస్తావించారన్నారు. అరివాలయం అవినీతి సొమ్ముతో నిర్మించినది కాదని, పార్టీ కార్యకర్తలు, నేతలు, సామాన్య ప్రజలు ఇచ్చిన విరాళాలు, వారి శారీరక శ్రమతో నిర్మించిన భవనం అనే విషయం అన్నామలైకి తెలిసే అవకాశం లేదన్నారు. 2026లోగా డీఎంకే మంత్రులంతా అవినీతి కేసుల్లో జైళ్లకు వెళతారంటూ జోస్యం చెబుతున్న అన్నామలై, 3026 వరకూ వేచి ఉన్నా ఆ జోస్యం ఫలించదన్నారు. డీఎంకేని నాశనం చేస్తామంటూ ప్రతిజ్ఞలు చేసినవారంతా పత్తాలేకుండా పోయారని తెలిపారు. అన్నామలై చేస్తున్న అనవసరమైన విమర్శలు డీఎంకే శ్రేణులలో ఉద్వేగం పెరుగుతుందనే విషయం ఆయన గుర్తుంచుకోవాలని ఆర్‌ఎస్ భారతి హితవు పలికారు. అరివాలయం చివరి ఇటుక తొలగించేంతవరకూ ఉంటానని చెబుతున్న అన్నామలై, ఆ భవనం వద్ద గడ్డి కూడా తొలగించలేరనే విషయం గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. అంతటి మగాడు పుట్టనేలేదు...అరివాలయాన్ని, డీఎంకేని కూల్చే మగాడు ఇంకా పుట్టనేలేదని దేవాదాయ శాఖ మంత్రి పీకే శేఖర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఎన్నికల్లో పోటీ చేయని అన్నామలై డీఎంకే గురించి అనవసరమైన విమర్శలు చేయడం గర్హనీయమన్నారు. నగరంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... డీఎంకేని, అరివాలయాన్ని నాశనం చేస్తామంటూ శపథాలు చేసినవారంతా కాలగర్భంలో కలిసిపోయారని, ఆ కోవలోనే అన్నామలై అడ్రస్ లేకుండా పోవటం ఖాయమన్నారు. 75 యేళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన డీఎంకే కార్యాలయం అరివాలయాన్ని కదిలించే మగాడు ఇంకా పుట్టనే లేదన్నారు. 2026 ఎన్నికల్లో డీఎంకే భారీ మెజారిటీలో అధికారంలో వచ్చితీరుతుందని, ఆ తర్వాత అన్నామలై సహా బీజేపీ నేతలంతా మూటముల్లె సర్దుకుని ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లటం ఖాయమని శేఖర్‌బాబు జోస్యం చెప్పారు.

## సరిహద్దుల్లో పాక్ కాల్పులు



**జమ్మూ-నవభూమి:** జమ్మూకశ్మీర్ పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటీ సెక్టర్‌లో బుధవారం అర్ధరాత్రి తీవ్ర అలజడి నెలకొంది. పాకిస్థాన్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి భారత సైన్యంపైకి ఒక్కసారిగా కాల్పులు జరిపింది. వెంటనే తేరుకున్న భారత సైన్యం ప్రతిగా ఎదురు కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో పాకిస్థాన్ వైపు భారీగా ప్రాణ నష్టం జరిగిందని భారత సైనికాధికారులు వెల్లడించారు. అయితే మృతుల సంఖ్యను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వారి వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ మృతి చెందిన కొంతమంది సైనికులకు ఓ పాక్ అధికారి నివాళులర్పిస్తున్న తేదీలేని వీడియో ఫేస్ బుక్‌లో దర్శనమిచ్చింది.మరోవైపు గురువారం కృష్ణ ఘాటీ సెక్టర్‌లో ఓ భారత జవాను ప్రమాదవశాత్తు ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టి గాయపడగా అతన్ని ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సరిహద్దుల వద్ద పరిస్థితి నిలకడగా ఉందని, కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని చెప్పారు. సరిహద్దుల వద్ద కాల్పుల ఘటన కొంత కలకలం రేపిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం అన్ని అదుపులోకి వచ్చాయని తెలిపారు. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, కాల్పుల విరమణకు సంబంధించి ఈ ఏడాదిలో తొలి ఘటన ఇదే కాగా సరిహద్దుల వద్ద కొన్ని రోజులుగా వివిధ సందర్భాలలో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది.

## సివిల్స్ దరఖాస్తు ప్రక్రియలో మార్పులు

**న్యూఢిల్లీ-నవభూమి:** సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ఏడాది ప్రిలిమ్స్ పరీక్ష ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో యూపీఎస్సీ పలు మార్పులు చేసింది. దరఖాస్తు సమయంలో సాంకేతిక లోపాలు ఎదురవుతున్నాయని అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈమేరకు నిర్ణయం తీసుకుంది. మార్పులకు సంబంధించి కమిషన్ అధికారిక నోటీస్ విడుదల చేసింది. వన్-టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్)లో కొన్ని ఎంట్రీలను 'ఎడిట్' చేసుకొనే అవకాశం కల్పించినట్లు తెలిపింది. సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష-2025 దరఖాస్తు గడువును ఈనెల 18 వరకు పొడిగించగా.. తుది దరఖాస్తు సమర్పణ తర్వాత ఏవైనా మార్పులు/సవరణలు ఉంటే 19 నుంచి 25వ తేదీ వరకు అవకాశం ఉంటుందని పేర్కొంది. దరఖాస్తు తుది సమర్పణ వరకు, ఆ తర్వాత మైనారిటీ స్థితి, 10 తరగతి రోల్ నంబర్ వంటి వాటిల్లో తప్పులు ఉంటే మార్చుకోవచ్చని యూపీఎస్సీ తెలిపింది. అయితే ఓటీఆర్ ప్రొఫైల్‌లోని పేరు, పుట్టినతేదీ, తల్లిదండ్రుల పేర్లు, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ కాలమ్స్‌లో మార్పులకు అవకాశం ఉండదని పేర్కొంది. పేరు మార్చుకున్నా లేదా మెట్రిక్యులేషన్/ఉన్నత విద్య సర్టిఫికెట్‌లోని పేరులో దోషం ఉన్న సందర్భాల్లో గెజిట్ నోటిఫికేషన్ సమర్పించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి లేకుంటే.. ప్రిలిమ్స్ ఫలితాల తర్వాత ఆన్‌లైన్‌లో సమర్పించొచ్చని పేర్కొంది. అభ్యర్థి తన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేదా ఈమెయిల్ ఐడీ యాక్సెస్ ను కోల్పోతే.. ఒకదాని ఆధారంగా మరో దాన్ని మార్చుకోవచ్చని తెలిపింది. రెండింటి యాక్సెస్ కోల్పోతే అవసరమైన మార్పుల కోసం కమిషన్‌కు అభ్యర్థన పెట్టుకోవాలని సూచించింది.

# అన్నమయ్య జిల్లాలో దారుణం.. రెచ్చిపోయిన ప్రేమోన్మాది



**కడప-నవభూమి:** ప్రేమికుల దినోత్సవం రోజున దారుణం జరిగింది. తన ప్రేమను అంగీకరించలేదని పగబట్టిన దుర్మార్గుడు.. యువతిపై కత్తితో దాడి చేసి యాసిడ్ పోశాడు. ఏపీలో అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకుంటున్న ఈ సంఘటన సంచలనంగా మారింది. బాధితురాలికి ఈ మధ్యనే పెళ్లి కుదిరింది. మరో నెల రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఆమె చావుతో ఆస్పత్రిలో పోరాడటం కలిచివేస్తోంది. అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలం ప్యారంపల్లికి చెందిన యువతి మదనపల్లెలో డిగ్రీ చదువుకుంది. చదువు పూర్తయ్యాక ఖాళీగా ఉండక, మదనపల్లెలోనే బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతోంది. ఈ నెల 7న ఆమెకు వివాహం నిశ్చయమైంది. ఏప్రిల్‌లో పెళ్లి చేసేందుకు ముహూర్తాలు కూడా తీశారు. త్వరలో కొత్త జీవితం ప్రారంభించాల్సిన ఆమెపై ఓ ఉన్మాది పగపట్టాడు. మదనపల్లె అమ్మచెరువు మిట్టకు చెందిన గణేశ్ అనే యువకుడు ప్రేమించమని ఆ యువతి వెంటపడుతూ వేధిస్తున్నాడు. దీనిపై పలుమార్లు ఆమె హెచ్చరించినా, ఉన్మాది గణేశ్ ప్రవర్తనలో మార్పు రాలేదు. స్థానిక సంస్థల్లో ఆ నిబంధన ఎత్తివేత ఈ క్రమంలో ఆమెకు వివాహం కుదరడాన్ని సహించలేకపోయాడు. తన ప్రేమను అంగీకరించని ఆమెపై ప్రతీకారం తీర్చుకోవాలని భావించి శుక్రవారం ఉదయం బాధితురాలి తల్లిదండ్రులు ఇంటి వద్ద లేని సమయంలో వచ్చాడు. బాధితురాలి తలపై కత్తితో దాడిచేశాడు. ఆ తర్వాత తన వెంట తెచ్చిన యాసిడ్ ను ఆమె ముఖంపై వేశాడు. ఈ దాడిలో యువతి తీవ్రంగా గాయపడింది. మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతి ఆరోగ్యం పట్ల బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ కస్టడీకి తిరుమల లడ్డూ కేసు నిందితులు




**ఏపీ-నవభూమి:** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి సరఫరా చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితులు నలుగురిని పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు. ప్రస్తుతం రిమాండ్ ఖైదీలుగా ఉన్న నిందితులను కోర్టు ఆదేశాల మేరకు సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. వీరిని ఐదు రోజులు పాటు విచారించనున్నారు. తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలపై కేసు నమోదు చేసిన సిట్ నలుగురిని అరెస్టు చేసిన విషయ తెలిసిందే. ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పొమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ చావ్డాలను విచారించాలని సిట్ అధికారులు తిరుపతి రెండో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, నిందితులను ఐదు రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. కోర్టు ఆదేశాలతో శుక్రవారం నిందితులను జైలు నుంచి తీసుకువచ్చిన పోలీసులు ముందుగా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. %ూశ్రీంశీ =ఘుం% - చంద్రబాబు సంచలన నిర్ణయం.. స్థానిక సంస్థల్లో ఆ నిబంధన ఎత్తివేత మరోవైపు సిట్ అధికారులు రెండు టమ్స్ ను ఏర్పాటు చేసి చెన్నై, ఉత్తరాఖండ్ లోని నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరి పాత్ర ఉందన్న కోణంలో ఆరా తీస్తున్న సిట్ త్వరలో మరికొందరి అరెస్టు చూపే అవకాశం ఉందంటున్నారు. ప్రస్తుతానికి ఈ కేసులో నలుగురిని అరెస్టు చేసినా, మరో 10 మంది సిట్ అదుపులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. కాగా, నిందితులను విచారించేందుకు సీబీఐ డెరెక్టర్ కూడా తిరుపతి రానున్నట్లు సమాచారం. సుప్రీం కోర్టు ఆదేశాలతో సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. దీంతో నిందితుల కస్టడీ సమయంలో విచారించేందుకు ఓ రోజు ఆయన వస్తారంటున్నారు. ఆ సమయంలోనే ఏ1 అరెస్టు కూడా జరిగే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

## బుల్లెట్ నడిపాడని చేతులు నరికారు



**చెన్నై-నవభూమి:** ఓ దళిత యువకుడు తనకు ఇష్టమైన బుల్లెట్ బండి నడపడమే తప్పిదమైపోయింది! 'జాతి తక్కువవాడివి!! మా ముందు బండి నడపడమేంట'ంటూ కొంతమంది అగ్రవర్ణాల వారు ఆ యువకుడి రెండు చేతులూ నరికేశారు. తమిళనాడులోని శివగంగ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు. ముగ్గురిని అరెస్టు చేశారు. శివగంగ జిల్లా మేల్‌పిడవూరు గ్రామానికి చెందిన దళితవర్గానికి చెందిన అయ్యాసామి, శివగంగలోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల అతడు తనకిష్టమైన బుల్లెట్ బండి కొన్నాడు.రోజూ దానిపై కాలేజీకి వెళ్తుండడం పట్ల గ్రామంలోని కొందరు అగ్రవర్ణాలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో అయ్యాసామి బుధవారం కళాశాలకు బుల్లెట్‌పై వెళ్తుండగా అతడిని ముగ్గురు అగ్రవర్ణాల యువకులు అడ్డుకున్నారు. 'కులం తక్కువోడివి..! నువ్వు మా ముందే బండెక్కుతావా?.. నీకు బుల్లెట్ కావాల్సివచ్చిందా?' అంటూ దాడి చేశారు. కత్తులతో ఆ యువకుడి రెండు చేతులూ నరికేశారు. చుట్టుపక్కల వారు అయ్యాస్వామిని మదురై రాజాజీ ఆస్పత్రికి తరలించారు. అతడి చేతులు అతికించేందుకు వైద్యులు శస్త్రచికిత్స చేపట్టారు. అయ్యాసామి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లిన సమయంలో దాడిచేసిన దుండగులు అతడి ఇంట్లోకి వెళ్లి వస్తువులను ధ్వంసం చేశారు.

## యూఎస్ వీసా రెన్యువల్ చేయాలనుకునేవారికి బ్యాడ్ న్యూస్!




**వాషింగ్టన్-నవభూమి:** డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా వీసా విషయాలకు సంబంధించిన వార్తలు తీవ్ర ఆందోళనలు కలిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పార్ట్ టైం జాబ్స్ పేరూ చెప్పి విద్యార్థులను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేసిన ట్రంప్ సర్కార్.. తాజాగా వీసా రెన్యువల్ విషయంలో ప్రపంచానికి మరో చేదువార్త వెల్లడించిందని తెలుస్తోంది.అమెరికా వీసా రెన్యువల్ కోసం తీసుకొచ్చిన "డ్రాప్ బాక్స్" నిబంధనలను కఠినతరం చేసినట్లు తెలుస్తోంది. ఈ విధానం ప్రకారం గత 12 నెలల్లో గడువుతీరిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా పునరుద్ధరించుకునే ఛాన్స్ ఉంటుంది. వాస్తవానికి అంతకుముందు ఈ గడుపు 48 నెలలుగా ఉండేది. తాజా నిబంధనలు తక్షణమే అమల్లోకి అని అంటున్నారు.స్థానిక సంస్థల్లో ఆ నిబంధన ఎత్తివేత తాజాగా పలు ఆంగ్ల మీడియాల్లో వెలువడుతోన్న కథనాల ప్రకారం.. తాజా డ్రాప్ బాక్స్ నిబంధనలతో హెచ్-1బీ సహా బీ1/బీ2 వంటి నాన్ ఇమిగ్రెంట్ వీసాదరుల దరఖాస్తులపై తీవ్ర ప్రభావం పడనుందని అంటున్నారు. ఇందులో భాగంగా... వీసా రెన్యువల్ కోసం వీరు సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి కరోనా మహమ్మారి కాలానికి ముందు ఇంటర్వ్యూ లేకుండా అమెరికా వీసా రెన్యువల్ కోసం 12 నెలల నిబంధనే అమల్లో ఉండేది. ఈ సమయంలో.. వీసా మంజూరు, రెన్యువల్ కు పడుతున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకొని 2022లో డ్రాప్ బాక్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. అప్పటి నుంచి ఈ 48 నెలల గడువు తెరపైకి వచ్చింది. అంటే.. గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండానే వీసా రెన్యువల్ కు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. అయితే.. ఇప్పుడు ట్రంప్ 2.0లో భాగంగా... మళ్లీ పాత పద్ధతి తెరపైకి తెచ్చారు. దీని ప్రకారం... వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెన్యువల్ కోసం మళ్లీ పర్సనల్ గా ఇంటర్వ్యూకు హాజరవ్వాల్సి ఉంటుంది!

## పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లుపై జేపీసీ నివేదిక!

**న్యూఢిల్లీ-నవభూమి:** సభ్యుల నిరసనలు, నినాదాలు, వాకౌట్లు, స్వల్ప వాయిదాల మధ్య వక్ఫ్ సవరణ బిల్లు-2024పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) నివేదిక గురువారం పార్లమెంటు ఉభయసభల ముందుకొచ్చింది. రాజ్యసభలో బీజేపీ సభ్యుడు మేధా విశ్రామ్ కులకర్ణి, లోకసభలో ఎంపీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్‌పర్సన్ జగదాంబికా పాల్ నివేదికను ప్రవేశపెట్టారు. రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జున్ ఖర్గే ఈ నివేదికను 'ఫేక్ రిపోర్టు' గా కొట్టిపారేశారు. విపక్ష ఎంపీలు జారీచేసిన అసమ్మతి నోట్‌ను నివేదిక నుంచి తొలగించారని, ఇది అప్రజాస్వామిక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదికను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి తిప్పి పంపాలని డిమాండ్ చేశారు. అయితే విపక్ష సభ్యుల ఆరోపణలను పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు కొట్టిపారేశారు. నివేదిక నుంచి ఏదీ తొలగించలేదని, అన్ని వివరాలనూ సభ ముందు ఉంచామన్నారు. మంత్రులు భూపేందర్ యాదవ్, నిర్మలా సీతారామన్ కూడా విపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని, సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాగా అభ్యంతరాల నోట్‌ను తొలగించారంటూ విపక్షసభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి సభలో నివేదికలోని ఐదో భాగానికి సంబంధించిన తప్పొప్పుల పట్టిక (కోరిజెండమ్)ను ప్రవేశపెట్టారు. లోక్‌సభలో అమిత్ షా మాట్లాడుతూ అసమ్మతి నోట్‌తో కూడిన నివేదికను ప్రవేశపెట్టడంపై బీజేపీకి అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. తొలి విడత బడ్జెట్ సమావేశాలకు ముగింపు పలుకుతూ ఉభయసభలు వాయిదాపడ్డాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 10నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి.
ముస్లింల అభిప్రాయాలను వక్ఫ్‌ప్యానల్ పూర్తిగా విస్మరించిందని, వక్ఫ్ సవరణ బిల్లును అమోదిస్తే, దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) హెచ్చరించింది. వక్ఫ్ బిల్లుపై ముందుకు వెళ్లొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బిల్లుపై జేపీసీ నివేదికను ఉభయసభల్లో ప్రవేశపెట్టిన నేపథ్యంలో లా బోర్డు అధ్యక్షుడు ఖలీద్ సయిఫుల్లా రెహమానీ విలేకరులతో వక్ఫ్ సమస్యలనేవి హిందువులు, ముస్లిం మధ్య పోరు కాదని.. ఇది న్యాయం కోసం జరిగే పోరాటమని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లును రూపకల్పనలో 'మతపరమైన వివక్ష' కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన యూట్యూబర్



**న్యూఢిల్లీ-నవభూమి:** "ఇండియా గాట్ టాలెంట్" వేదికగా ఓ కంటెస్టెంట్ ను ఉద్దేశించి యూట్యూబర్ రణవీర్ అల్లాబాదియా చేసిన వ్యాఖ్యలు ఎంత తీవ్ర దుమారం రేపాయనేది తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే అతడిపై వేర్వేరు రాష్ట్రాల్లో ఎఫ్.ఐ.ఆర్.లు నమోదయ్యాయి. దీంతో.. ఆయన తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడ చుక్కెదురైంది. ఇతడి అభ్యర్థనను సుప్రీం తోసిపుచ్చింది.ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియాకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. వాస్తవానికి వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్.ఐ.ఆర్.లు అన్నింటినీ క్లబ్ చేయాలని రణవీర్ తన పిటిషన్ లో కోరాడు. ఇదే సమయంలో ముందస్తు బెయిల్ ను అభ్యర్థించాడు. ఈ క్రమంలో... అతడి విజ్ఞప్తిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం తిరస్కరించింది. స్థానిక సంస్థల్లో ఆ నిబంధన ఎత్తివేత ఈ సందర్భంగా స్పందించిన న్యాయమూర్తి.. ఇప్పటికే కేటాయించిన తేదీకే విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. కాగా... ఓ కామెడీ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెంట్ ని తల్లితండ్రుల గురించి, శృంగారం గురించి ప్రశ్నించి వివాదాల్లో చిక్కుకున్నాడు రణవీర్ అల్హాబాదియా. ప్రస్తుతం ఇతడి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందని చెబుతున్నారు. అతడు చేసిన వ్యాఖ్యలపై పలువురు పార్లమెంట్ సభ్యులు సైతం అభ్యంతరం వ్యక్తం చేసిన పరిస్థితి. ఈ వ్యవహారంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. తాను ఈ షో చూడలేదు కానీ.. జరిగిన దాని గురించి తనకు సమాచారం అందిందని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పూర్తిగా అనుచితం అని తెలిపారు. ప్రతీ ఒక్కరికీ వాక్ స్వాతంత్ర్యం ఉంటుంది కానీ.. మనం ఇతరుల స్వేచ్ఛను అతిక్రమిస్తే అది ముగుస్తుంది అని అన్నారు. వంశీ అరెస్టులో అధికార దుర్వినియోగం ఈ నేపథ్యంలో రణవీర్ క్షమాపణలు చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని.. వాటిలో ఎలాంటి కామెడీ లేదని.. ఈ విధంగా తన ఛానల్ ను ప్రచారం చేసుకోవాలని తాను అనుకుంటున్నట్లు చాలా మంది భావిస్తున్నారు కానీ.. అది తన ఉద్దేశ్యం కాదని.. తన వ్యాఖ్యలను తాను సమర్థించుకోవడం లేదని.. తనను క్షమించాలని అన్నాడు. మరోపక్క... కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటీసుల మేరకు అతని వ్యాఖ్యలు ఉన్న వీడియోను యూట్యూబ్ డిలీట్ చేసింది. ఈ వ్యాఖ్యలపై సీరియస్ గా స్పందించిన జాతీయ మహిళా కమిషన్.. ఈ నెల 17న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది.

# బ్రిక్స్ దేశాలకు ట్రంప్ బెదిరింపులు.. మామూలుగా లేవు!



**వాషింగ్టన్-నవభూమి:** బెదిరించడం మొదలుపెడితే తనకంటే బాగా ఎవరూ బెదిరించలేరు, బ్లాక్ మెయిల్ చేయలేరు అన్నట్లుగా ట్రంప్ 2.0లో ఆయన వ్యవహారశైలి సాగుతుందనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల అమెరికాలో అక్రమ వలసదారులుగా ఉన్న కొలంబియా దేశస్థులను వారి స్వదేశానికి పంపిన సమయంలో ట్రంప్ బెదిరింపులు ఎలా ఉంటాయనేది తెలిసిందే. తమ పౌరులను నేరస్థులుగా ట్రీట్ చేస్తూ పంపిన అమెరికా రక్షణ శాఖ విమానాలను కొలంబియా వెనక్కి పంపించేసింది. దీంతో.. ఆ దేశంపై సుంకలు 25శాతం పెంచుతున్నట్లు వైట్ హౌస్ నుంచి వార్తలు బయటకు వచ్చాయి. దీంతో.. కొలంబియా దిగిరాక తప్పలేదు. ఈ నేపథ్యంలో తాజాగా బ్రిక్స్ దేశాలను ట్రంప్ బెదిరించడం వైరల్ గా మారింది. స్థానిక సంస్థల్లో ఆ నిబంధన ఎత్తివేత అవును... బ్రిక్స్ అనేది 10 దేశాలతో కూడిన అంతర్ ప్రభుత్వ సంస్థ అనే సంగతి తెలిసిందే. ఇందులో.. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌతాఫ్రికాతో పాటు ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్యులుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ దేశాలు డాలర్ తో ఆడాలనుకుంటే వాణిజ్యంతో వారికి చెక్ పెడతామని ట్రంప్ అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా.. భారత ప్రధాని నరేంద్ర మోడీ.. డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీకి కొన్ని గంటల ముందు స్పందించిన ట్రంప్.. బ్రిక్స్ ఓ చెడ్డ ప్రతిపాదన తీసుకొచ్చిందని.. డాలర్ తో ఆడుకోవాలనుకుంటే చర్యలు తప్పవనే తన హెచ్చరికతో వారు భయపడ్డారని అన్నారు. %ూశ్రీంశీ =ఘుం% - జగన్ సంచలన ఆరోపణలు.. వంశీ అరెస్టులో అధికార దుర్వినియోగం ఇదే సమయంలో... తమకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే ఆయా దేశాల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని.. ఒక వేళ వారు అది చేయాలనుకుంటే.. టారిఫ్ లు విధించవద్దని తన దగ్గరకు వచ్చి వేడుకుంటారని.. తన బెదిరింపులతో బ్రిక్స్ అంతమైందని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీంతో.. ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది. కాగా... గత ఏడాది అక్టోబర్ లో రష్యాలోని కజాన్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బ్రిక్స్ దేశాలు ఉమ్మడిగా కరెన్సీ రూపొందించడంపై దృష్టి పెట్టాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పిలుపునిచ్చారు. డిజిటల్ కరెన్సీని వాడుకోవాలని ప్రతిపాదించారు. ఇదే సమయంలో... బ్రిక్స్ సభ్య దేశాలు కొత్త ఆర్థిక సాధనాలను వినియోగించుకోవాలని పుతిన్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే... డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
శనివారం
15 । ఫిబ్రవరి । 2025



## తేల్చిచెప్పేసిన మాజీ ముఖ్యమంత్రి.. విషయం ఏంటంటే..



చెన్నై-నవభూమి: ఎలాంటి నిబంధన లేకుండా తనతో పాటు టీటీవీ దినకరన్, శశికళ(తదితరులు అన్నాడీఎంకేలో విలీనానికి సిద్ధంగా ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం) తెలిపారు. ఈ వ్యవహారంపై తేనిలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అందరూ సమష్టిగా పనిచేయాలని అధిక శాతం మంది కార్యకర్తలు కోరుకుంటున్నారన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు తాను, టీటీవీ దినకరన్, శశికళ అన్నాడీఎంకేలో విలీనానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అత్తికడవు-అవినాశి పథకానికి జయలలిత మినహా మరెవరికీ హక్కు లేదన్నారు. ఆ ప్రకారం, ఎడప్పాడి పళనిస్వామిని వ్యతిరేకిస్తున్నారా అనే విషయం సెంగోట్టయన్ సమాధానం చెప్పాలని ఓపీఎస్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పెట్టుబడుల ప్రకటనలతో సరిపోలని ప్రగతి

ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్%-%-డబ్ల్యుఇఎఫ్) వార్షిక సమావేశాలను, అంతర్జాతీయ పెట్టుబడుల అవగాహన ఒప్పందాలకు పరిమితం చేయకుండా, పారిశ్రామిక, ఆర్థిక, సామాజిక రంగాలలో నిష్ణాతులైన పలువురు ప్రపంచస్థాయి ప్రభావశీలులైన వ్యక్తులతో దీర్ఘకాలిక పరిచయాలు నిలుపుకోవటానికీ, వర్తమానంలోనూ భవిష్యత్తులోనూ ప్రపంచ దిశ -దశ ఏమిటి అనే విషయంలో అవగాహన కలగడానికీ అవకాశంగా ఉపయోగించుకోవాలని ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ఇంచుమించు ఇదే అభిప్రాయాన్ని దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా వెల్లడించారు. ఇటీవలి డబ్ల్యుఇఎఫ్ దావోస్ వార్షిక సమావేశంలో, భారత కంపెనీలతో సహా అంతర్జాతీయ పెట్టుబడి సంస్థలతో పెద్ద ఎత్తున అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నట్లు కొందరు ముఖ్యమంత్రుల అవాస్తవ ప్రకటనల నేపథ్యంలో ఇలాంటి విశ్లేషణలకు ప్రాముఖ్యత వున్నదనాలి.డబ్ల్యుఇఎఫ్ స్విట్జర్లాండ్‌లోని ఒక అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థగా 1971 జనవరి 24న జర్మన్ ఇంజనీర్, ఆర్థికవేత్త క్లాస్ స్క్వాబ్ తన 33వ ఏట యూరోపియన్ మేనేజ్‌మెంట్ ఫోరమ్ పేరుతో స్థాపించారు. దీని లక్ష్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంబీ వ్యాపార, రాజకీయ, విద్యావేత్తలతో పాటు సమాజంలోని ఇతర ప్రతిభాశీలురైన నాయకులను ఒక ఉమ్మడి వేదిక మీదకు చేర్చి, వార్షిక సదస్సులు నిర్వహించి, ప్రపంచ, ప్రాంతీయ, పారిశ్రామిక విధానాలను రూపొందించడం. ఇటీవల ముగిసిన 54వ డబ్ల్యుఇఎఫ్ వార్షిక సమావేశం జనవరి 15-%-%19 తేదీల మధ్య దావోస్‌లో జరిగింది.ఇందులో అంతర్జాతీయ సంస్థల, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతదేశం నుండి గతంలో కంటే అత్యధిక సంఖ్యలో 133 మంది ప్రతినిధులు ('ఒకే బృందం, ఒక భారతీయ ప్రదర్శన' అనే థీమ్‌తో) హాజరయ్యారు. వీరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు కూడా ఉన్నారు. ఐదుగురు కేంద్ర మంత్రులు, ముగ్గురు రాష్ట్ర ముఖ్యమంత్రులతో సహా, వివిధ రంగాల నుండి సుమారు 100 మంది సీఈఓలు పాల్గొన్నారు.యూరోపియన్ మేనేజ్‌మెంట్ నిపుణలకు, అమెరికన్ మేనేజ్‌మెంట్ మెళకువలను, విధివిధానాలను నేర్పించడమనే క్లాస్ స్క్వాబ్ ప్రారంభ ఆలోచన క్రమంగా ఆర్థిక, సామాజిక సమస్యలపై దృష్టి పెట్టడంగా మార్పు చెందింది. 1971 సంవత్సరం నాటి ప్రారంభ సమావేశానికి 400 మంది దిగ్గజ యూరోపియన్ వ్యాపారవేత్తలను, వివిధ రంగ నిపుణులను ఆహ్వానించి, స్క్వాబ్ వ్యూహాత్మకంగా తక్షణ, భవిష్యత్తు నిధులను సమీకరించాడు. స్విస్ ఫెడరల్ ప్రభుత్వ పర్యవేక్షణలో లాభాపేక్షలేని సంస్థగా స్థాపించబడిన డబ్ల్యుఇఎఫ్ వార్షిక సమావేశాలు నిర్వహించడం ఆనవాయితీగా సాగుతున్నది.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2015లో దాలియాన్‌లో జరిగిన అలాంటి ఒక ప్రత్యేక సమావేశంలో పాల్గొని, తనదైన ప్రత్యేక శైలిలో, తెలంగాణను పెట్టుబడుల స్వర్గంగా ప్రచారం చేయడంలో సఫలమయ్యారు. ఆ సమావేశంలో ఆయన రాజనీతిజ్ఞతతో చేసిన ఉపన్యాసంలో భారత ఆర్థిక వ్యవస్థను సమర్థించడం, చైనా అభివృద్ధిని ప్రశంసించడం, తెలంగాణ సాధించిన అభివృద్ధిని తెలియచేయడం విశేషం.ప్రత్యేక ఆహ్వానితులకే ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొనే వీలుంది. ఆర్థిక, రాజకీయ రంగంలో ప్రధాన పాత్రదారులు, క్లిష్టతరమైన ప్రపంచ సమస్యలను పరిష్కరించడం లాంటి డబ్ల్యుఇఎఫ్ లక్ష్యాలను ముందుకు తీసుకుపోగలిగేవారు సమావేశాలకు ఆహ్వానితులు. పెట్టుబడుల అవకాశాల కోసం తెరవెనుక లాబీయింగ్ చేయడానికి ఈ వేదికను ఉపయోగించుకోవచ్చు. బహుశా అందువల్లనే, భారతదేశం నుండి ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ఈ వేదిక వార్షిక సమావేశాలలో పాల్గొంటారు. నియంత్రణల సడలింపునకు, మార్కెట్ స్వేచ్ఛకు ప్రాధాన్యమిచ్చే 'నయా ఉదారవాద విధానాల' వేదికగా డబ్ల్యుఇఎఫ్ మారుతున్నదన్న విమర్శ వస్తున్నది. బహుశా ప్రజల సార్వజనీన, విస్తృత ప్రయోజనాలకు ఈ వేదిక సరిపడకపోవచ్చునేమో. ఏదేమైనా, అభివృద్ధి చెందని, చెందుతున్న దేశాల పెట్టుబడి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి ఇది ప్రధాన వేదికే.నారా చంద్రబాబునాయుడు 1990%-%-2000 మధ్య కాలంలో, ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొన్న తొలి భారతీయ ముఖ్యమంత్రులలో బహుశా ప్రథముడు కావచ్చు. ఆయన ఆ వేదికను చాకచక్యంగా ఉపయోగించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విదేశీ ప్రత్యక్ష%-%పరోక్ష పెట్టుబడుల కేంద్రంగా మలిచారు. హైదరాబాద్‌ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంగా రూపొందించి, దేశ ఐటీ వృద్ధిలో ఆయన నిర్వహించిన పాత్ర అమోఘం. ఈసారి కూడా చంద్రబాబునాయుడు వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో చర్చలు జరిపారు. అలాగే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2023లోనూ, ఇప్పుడూ కూడా పాల్గొని అమెజాన్, సన్ పెట్రోకెమికల్స్, టిల్‌మన్ గ్లోబల్ హోల్డింగ్స్ వంటి హేమాహేమీ సంస్థల నుండి రూ.1.78లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను తెలంగాణకు సాధించారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 49,550 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు ప్రభుత్వ అంచనా. ఇందుకు ముఖ్యమంత్రిని, ఆయన సహచర ప్రతినిధుల బృందాన్ని అభినందించాలి.ప్రపంచ ఆర్థిక వేదిక అంతర్జాతీయ భాగస్వామ్యాలను నిర్మించేందుకు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు పెట్టుబడులను ఆకర్షించేందుకు విశిష్టమైన వేదికగా ఎదుగుతున్నప్పటికీ, ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ -ఉపాధి కల్పన వంటి వాస్తవిక ప్రయోజనాలను ఎంతవరకు సాధిస్తున్నదీ అనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. చంద్రబాబునాయుడు పాలన చేసిన రోజుల నుండి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తదనంతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర నాయకులు ఈ వేదికను సద్వినియోగం చేసుకుని, బిలియన్ డాలర్లలో పెట్టుబడులు పొందినట్లు ప్రకటనలు చేస్తున్నారు. ఈ ప్రకటనలు ఎంతమేరకు దీర్ఘకాలిక అభివృద్ధి సాధించడానికి దోహదపడుతాయనేది కూడా 'బిలియన్ డాలర్ల' ప్రశ్నే! లేదా, రాజకీయ స్వప్రయోజనాలను ప్రచారం చేసుకోవడానికేనా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది.ఈ నేపథ్యంలో, జనాభా సమస్యను మొట్టమొదట సూత్రీకరించిన విశ్వవిఖ్యాత బ్రిటీష్ ఆర్థికవేత్త రాబర్ట్ థామస్ మాల్థస్ 'జనాభా సిద్ధాంతాన్ని' ప్రపంచ ఆర్థిక వేదికలో రాజకీయ నాయకులు ప్రకటించే బిలియన్ డాలర్ల పెట్టుబడులతో పోల్చి చూస్తే ఆసక్తికరంగా ఉంటుంది. ఆహారధాన్యాల పెరుగుదల రేటు కంటే జనాభా పెరుగుదల రేటు హెచ్చుగా ఉంటుందని మాల్థస్ తన సిద్ధాంతంలో వివరించాడు. ఆహార ధాన్యాలు అంకశ్రేణిలో పెరిగితే, జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంది.

## ర్యాగింగ్ రక్కసిని రెక్కపట్టి పక్కకు నెట్టేయ్యాలి"





కేరళలోని కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులపై సీనియర్లు ర్యాగింగ్ చేసారు. హాస్టల్ గదుల్లో వివస్త్రలను చేసి, ప్రైవేట్ భాగాలపై గాయాలు కలిగించడానికి డంబెల్స్ ఉపయోగించి తీవ్రమైన శారీరక వేధింపులకు గురిచేసి క్రూరంగా హింసించారు. ఈ విషయం విన్న ప్రజలందరూ ఒక్కసారి తుళ్ళిపడ్డారు.

**ర్యాగింగ్ - రూపాలు:**

కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థులతో స్నేహాన్ని బలపరుచుకునే విధానాన్ని మరచి సాటి విద్యార్థులను హింసకు గురిచేసి వాటిని చూసి పాశవిక ఆనందాన్ని పొందుతూ ఒక్కోసారి సాటి విద్యార్థులను చావు దాకా తీసుకెళుతున్నారు అక్కడి సీనియర్లు. ర్యాగింగ్ వందలాది మంది అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది. వేలాది మంది తెలివైన విద్యార్థుల కెరీర్‌ను నాశనం చేసింది. విద్యా సంస్థల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను మానసికంగా, శారీరకంగా వేధించడం లేదా అణచివేయడాన్ని ర్యాగింగ్ అంటారు. ' మాట్లాడడం లేదా వ్రాయడం ద్వారా ఇతర విద్యార్థులను ఆటపట్టించేలా ప్రవర్తించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం. క్రమశిక్షణా రాహిత్యంతో కూడిన ఏదైనా క్రమరహిత ప్రవర్తన. ' అని 1999లో విశ్వ జాగృతి కేసు విషయంలో సుప్రీం కోర్టు ర్యాగింగ్‌ను నిర్వచించింది. ఇది మానవ హక్కుల దుర్వినియోగానికి పరాకాష్ట. ర్యాగింగ్ అనేది శారీరక, మానసిక, లైంగిక వేధింపులతో సహా అనేక రూపాలలో ఉంటుంది.

**ర్యాగింగ్ ఒక రకమైన వివక్షే !**

ర్యాగింగ్ కూడా ఒక రకమైన వివక్షే ! రంగు, జాతి, మతం, కులం, లింగం, లైంగిక ధోరణి, భాషా గుర్తింపు, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం, ప్రాంతీయత ఆధారంగా మరొక విద్యార్థిపై చూపే వివక్ష ! దీనికి ఎక్కువ శాతంలో సామాన్యులు మాత్రమే అధికంగా బలవుతున్నారు. సామాజికంగా, ఆర్థికంగా హోదాలో ఉన్నవారి జోలికి ర్యాగింగ్ దరిచేరదు. ఎందుకంటే వాళ్లంటే భయం.

**తమిళనాడు మొదటిది:**

డెబ్బైవ దశకం చివరిలో ఒక ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత కేంద్ర ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మద్రాస్ విశ్వవిద్యాలయం అప్పటి వైస్ ఛాన్సలర్ కుమారుడు నవరసుపై అదే కళాశాలలో సీనియర్ విద్యార్థి జాన్ డేవిడ్ దాడి చేయడమే కాకుండా తన పాదరక్షలను విప్పి నాకమని బలవంతం చేశారు. అతను అలా చేయడానికి నిరాకరించడంతో అతన్ని హింసాత్మకంగా కొట్టి చంపారు. ఈ కేసు ఆధారంగా 1997లో తమిళనాడు రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని ఆమోదించింది.

**కట్టడికి కమిటీలు:**

ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వ జాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ని కోరింది. 'ప్రొఫెసర్ కెపియస్ ఉన్ని' ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ర్యాగింగ్‌పై చట్టాలు తీసుకురావాలని, అడ్మిషన్ రద్దు నుంచి లక్ష రూపాయల వరకు జరిమానాతోపాటు శిక్షలు విధించాలని పేర్కొన్నారు. వసతిగృహాల్లో వార్డెన్‌లు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను మూసేయ్యాలని కూడా సూచించారు. 2001లో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ను నిషేధించింది. ర్యాగింగ్ సమస్యలను పర్యవేక్షించడానికి, పరిష్కరించడానికి విద్యా సంస్థలలో ప్రొక్టోరల్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తీవ్రమైన సంఘటనలు జరిగితే పోలీసులకు నివేదించాలని సిఫార్సు చేసింది. 2006లో సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సిబిఐ డైరెక్టర్ 'డాక్టర్ రాఘవన్' ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటు చేసింది. 2007 ఆర్.కె. రాఘవన్ కమిటీ నివేదిక ర్యాగింగ్‌ను మానసిక వ్యాధిగా అభివర్ణించింది. దాని నిషేధం, నివారణ చర్యల అమలు రెండింటినీ సిఫార్సు చేసింది. ర్యాగింగ్‌కు పాల్పడే వ్యక్తులపై తీసుకోగల చర్యలను, దీనిని అరికట్టడంలో విఫలమైన సంస్థలపై సాధ్యమయ్యే చర్యలను సూచించడం మొదలైన పలు కీలక అంశాలను స్పృశిస్తూ ర్యాగింగ్‌కు మానసిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సహా అనేక అంశాలు ఉన్నాయని, ఇది ఉన్నత విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పాఠశాల దశ నుంచే మానవీయ విలువలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించ బడుతుందని పేర్కొంది. క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యుజిసి ఉన్నత విద్యా సంస్థల్లో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి కొన్ని నిబంధనలను 2009లో తీసుకువచ్చింది. ఈ నిబంధనలను అన్ని ఉన్నత విద్యా సంస్థలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. ర్యాగింగ్ చేసిన వారు దోషులుగా తేలితే వారిపై తీసుకోవలసిన చర్యలను సూచించింది. అవి తరగతులకు హాజరుకాకుండా సస్పెన్షన్లు చేయొచ్చని, స్కాలర్‌షిప్ లేదా ఫెలోషిప్, ఇతర ప్రయోజనాలను ఉపసంహరించుకోవచ్చని, పరీక్షలకు హాజరు కాకుండా డిబార్ చేయొచ్చని, పరీక్షల ఫలితాలను నిలిపేయొచ్చని, సంస్థ నుండి బహిష్కరణ తత్ఫలితంగా నిర్ణీత వ్యవధిలో ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయడం వంటివి ఉన్నాయి.

**తెలుగు రాష్ట్రాలలో నిషేధం:**

ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేద చట్టాన్ని ప్రవేశపెట్టింది. విద్యాసంస్థలు, కళాశాలు, విద్యను బోధించే ఏ సంస్థ అయినా, విద్యార్థి వసతిగృహం, ట్యుటోరియల్ కాలేజీ, రోడ్లు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాల వంటి ప్రదేశాలన్నింటిలోనూ ర్యాగింగ్ జరపటం నేరంగా పేర్కొంది. ర్యాగింగ్ సందర్భంలో మరణించటం జరిగిన లేదా ఆ విద్యార్థి ఆత్మహత్యకు లోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 50,000 రూపాయలవరకు జరిమానా విధింపబడతాయని తెలిపింది.

**సవాళ్లు:**

చట్టాలు ప్రధానంగా ర్యాగింగ్ మూల కారణాలు, ప్రవర్తనలను పరిష్కరించడం కంటే దానిని నిషేధించడంపై దృష్టి పెడుతున్నాయి. ఫలితంగా ర్యాగింగ్ సంఘటనలను నిరోధించడంలో విఫలమవుతున్నాయి. విద్యా సంస్థలు తమ ర్యాగింగ్ నిరోధక ప్రయత్నాలను 'ర్యాగింగ్ నిరోధక' నోటీసులను ప్రదర్శించడం, అండర్‌టేకింగ్‌లను పొందడం వంటి లాంఛనాలకే పరిమితం చేస్తున్నాయి. ఇవి ర్యాగింగ్‌ను సమర్థవంతంగా నిరోధించలేకపోతున్నాయి. యుజిసి 2009 నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ అధికారులు కఠినంగా అమలు చేయకపోవడం వల్ల క్యాంపస్ వాతావరణాలు అసురక్షితంగా మారుతున్నాయి.

**పరిష్కారాలు :**

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ర్యాగింగ్ గురించి అవగాహన కలిగించాలి. విద్యాలయాల్లో ' యాంటీ ర్యాగింగ్ టీమ్ ' లను ఏర్పాటు చేయాలి. సీనియర్లు, జూనియర్లకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. సున్నితమైన ప్రదేశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి. కళాశాలలో చేరినప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్కి సంబంధించి అఫడవిట్ తీసుకోవాలి. ర్యాగింగ్‌ను సమర్థవంతంగా అరికట్టే ప్రత్యక్ష చర్యను కళాశాలల్లో తీసుకోవాలి. హాస్టల్‌లో విద్యార్థుల కార్యకలాపాలపై వార్డెన్లు నిఘా ఉంచాలి. యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలి. విద్యార్థులు కూడా యాంటీ ర్యాగింగ్ సెల్స్, హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సెంటర్లు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలి.

**అందరి సహకారం అవసరం:**

ర్యాగింగ్ నియంత్రణకు విద్యార్థులు, విద్యా సంస్థల అధికారులు, తల్లిదండ్రులు, మనస్తత్వవేత్తలు, పౌరసమాజం, న్యాయ నిపుణులు, స్థానిక అధికారులు, రాజకీయ ప్రతినిధులు, సామాజిక సంస్థలు, మీడియా సమిష్టి కృషితో ర్యాగింగ్‌ను నిరోధించవచ్చు. దీన్ని అరికట్టడానికి చట్టాలు, విద్యా సంస్థల భాగస్వామ్యం, సమాజంలో నైతిక బాధ్యత అవసరం. ప్రతి విద్యార్థి సురక్షితమైన వాతావరణంలో చదువుకునే హక్కును కాపాడటం మనందరి కర్తవ్యం. ఈ విధంగా ర్యాగింగ్ రక్కసిని రెక్కపట్టి పక్కకు నెట్టేయ్యాలి.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

## ఉచితాలకు ఇకనైనా బ్రేకుపడేనా ?



ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే సంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12 నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పనిచేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతి అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా... పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి అనుమతించడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా ? ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధి కోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు. ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమయింది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటివలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన్ మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీంకోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం.

**సుప్రీంకోర్టు ఆదేశాలు :**

యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జూలై 2013న గౌరవ సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలును తెలిపింది. "ఎన్నికల మ్యానిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ యొక్క స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీచేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించకముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని గౌరవ సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశ్యం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని " సుప్రీంకోర్టు తెలిపింది.


**ఎన్నికల సంఘం సూచనలు :**

గౌరవ సుప్రీం కోర్టు యొక్క ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8 వ భాగంలో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందుపర చబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరుల కోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ యొక్క స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మ్యానిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాలవ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటికంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు పొందుపర్చినట్టు డిక్లరేషన్ సైతం మేనిఫెస్టోతో పాటు ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఎన్నికల కమీషన్ తెలిపింది. ఇంకా రాజకీయపార్టీల ఎన్నికల మేనిఫెస్టోలను భవిష్యత్ అవసరాల కోసం ఎన్నికల సంఘం భద్రపరుస్తుందని 2016 డిసెంబర్ 27న ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులలో తెలిపింది.

కింజరాపు అమరావతి
82472 86357



## ప్రేమ శాశ్వతమే కానీ...



'ప్రేమంటే ఏమిటి?' అనే ప్రశ్నకు సమాధానం సంక్లిష్టంగా ఉంటుంది. అది వ్యక్తుల మీద, పరిస్థితుల మీద, సామాజిక సంబంధాల మీద ఆధారపడి ఉంటుంది. మనుషులు ఉన్నంతవరకూ ప్రేమలు కూడా ఉంటాయి. అంటే ప్రేమ శాశ్వతం. కానీ... పరస్పర అనురాగాల నుంచి అతీంద్రియమైన స్పృహ వరకూ... ప్రేమ అనేది ఒక సోపాన క్రమం. దీనిలో అనేక పొరలు, అనేక స్థాయిలు ఉంటాయి. మీ స్థాయికి అనుగుణంగానే ప్రేమ గురించి మీ ఆలోచనలు ఉంటాయి. ప్రేమ గురించి హిట్లర్ ఆలోచన ఒక విధంగా ఉంటుంది. గౌతమ బుద్ధుడి ఆలోచన మరో విధంగా ఉంటుంది. అవి వేర్వేరు ధ్రువాలు కాబట్టి పరస్పర విరుద్ధంగా ఉంటాయి.

**ఆ పేరుతో నడిచేది రాజకీయమే...**

కోట్లాది మందికి ప్రేమ గురించి ఏమీ తెలియదు. అత్యల్ప స్థాయిలో... ప్రేమ అంటే రాజకీయం, అధికారం. ఆధిపత్యం అనే ఆలోచనతో ప్రేమ ఎక్కడైతే కలుషితమయిందో... అదే రాజకీయం. దాన్ని మీరు ఎలాగైనా పిలవొచ్చు. కానీ అది రాజకీయమే. భార్యాభర్తలు, ప్రేయసీ ప్రియులు, స్నేహితుల మధ్య నడిచేదంతా మొత్తం రాజకీయమే. ఒకరిమీద మరొకరు ఆధిపత్యాన్ని చెలాయించా లనుకుంటారు. చిత్రమేమిటంటే... ఆ ఆధిపత్యాన్ని మీరు ఆస్వాదిస్తారు. ఇటువంటి ప్రేమ రాజకీయం తప్పితే మరొకటికాదు. అది చక్కెర పూసిన చేదు మాత్ర. మీరు ప్రేమ గురించి మాట్లాడతారు, కానీ అందులో నిగూఢంగా, లోతుగా ఉన్న కోరిక... మరొకరిని దోచుకోవడమే. ఇదంతా మీరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని నేను అనడం లేదు. మీకు ఆ స్పృహ ఉండదు. ఇదంతా మనం ఆలోచించకుండానే జరిగిపోతూ ఉంటుంది. అందుకే ఇతరులపై ఆధిపత్యం చెలాయించడం, అసూయ పడడం ప్రేమలో భాగం అయిపోయింది. ఇలాంటి ప్రేమ ఆనందం కన్నా దుఃఖాన్నే ఎక్కువగా సృష్టిస్తుంది. దీనిలో 99 శాతం చేదుగా ఉంటుంది. దాని మీద మీరు పూసిన చక్కర ఒక్క శాతమే ఉంటుంది.మీ ప్రేమ వ్యవహారం ఆరంభంలో ఉన్నప్పుడు... మీరు తీపిని రుచి చూస్తారు. త్వరలోనే ఆ చక్కెర మాయమవుతుంది. చేదైన వాస్తవాలు కనిపించడం ప్రారంభిస్తాయి. మొత్తం విషయమంతా వికారంగా మారిపోతుంది.అందుకనే ఎంతోమంది వ్యక్తులు ఇకపై మనుషుల మీద ప్రేమ పెంచుకోకూడదని నిర్ణయించుకుంటారు. కుక్కనో, పిల్లినో, చిలుకనో తెచ్చుకొని, వాటిని పెంచుకుంటారు. వాటిమీద ప్రేమను పెంచుకుంటారు. అలాగే మరి కొందరు కార్లను, విల్లాలను, విలాస వస్తువులను పోగు చేసుకోవడానికి ఇష్టపడతారు. దీనివల్ల మీ ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఆస్కారం ఉంటుంది. ఇది సులువైన పని. ఎందుకంటే మానవ సంబంధాలలో ఉండే సంక్లిష్టత వీటిలో లేదు. మనుషులతో ప్రేమగా ఉండడం అనేది పూర్తి నరకంగా, నిరంతర సంఘర్షణగా మారింది. అందుకే జనం పశువులతో, పక్షులతో, యంత్రాలతో, వస్తువులతో ప్రేమలో పడుతున్నారు. ఇది ప్రేమ తాలూకు అత్యల్పమైన రూపం. దాన్ని మీరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు... అవగాహనలో మరో మెట్టుకు చేరుకుంటారు. ఒక్కొక్క సోపానాన్ని అధిరోహిస్తూ... అత్యున్నత శిఖరం చేరుకుంటారు. అప్పుడు ప్రేమ అనేది రాజకీయ సంబంధం కాదు. ఈ లోకాన్ని, లోకులను బుద్ధుడు ప్రేమించాడు, ఏసుక్రీస్తు ప్రేమించాడు. ప్రతిఫలంగా వారేమీ కోరుకోలేదు. మీరు కూడా అలాగే ప్రేమిస్తారు. ఇవ్వడంలో ఉన్న ఆనందాన్ని ఆస్వాదించడం కోసం ప్రేమను పంచుతారు. ఆ స్థితికి చేరుకున్నాక ప్రేమ అనేది ఒక బేరం కాదు. దాని సౌందర్యం అతీంద్రియంగా ఉంటుంది. అప్పటివరకూ మీరు ఆనందించిన ఆనందాలన్నిటినీ మించిన ఆనందాన్ని మీరు పొందుతారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్ | శనివారం | 15 ఫిబ్రవరి 2025

## నూనె వాడకం తగ్గించాలంటే..!



వంటకాల్లో అధికంగా నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. నూనె వాడకాన్ని ఎలా తగ్గించాలో తెలుసుకుందాం!

వంట చేసేటప్పుడు నూనెను నేరుగా బాటిల్‌తో కాకుండా చెంచాతో కొలిచి వేయడం అలవాటు చేసుకోవాలి. కూరలు చేసేటప్పుడు, పచ్చళ్ల తాలింపులో ఎక్కువ నూనెని ఉపయోగించవద్దు.మూకుడు నిండుగా నూనె పోసి చేసే వంటకాలకు బదులు ఆవిరి మీద ఉడికించి చేసే అల్పాహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వేపుళ్లు తగ్గించాలి. తాలింపు కూరలు చేసుకుంటే శరీరానికి ఎ, డి, కె విటమిన్లు బాగా అందుతాయి.

అప్పడాలను నూనెలో వేయించకుండా సన్నని మంట మీద కాల్చుకుని తినవచ్చు.

డీప్ ఫ్రైకి బదులు షాలో ఫ్రై, రోస్ట్, బేకింగ్, గ్రిల్లింగ్, స్టీమింగ్ పద్ధతులను అనుసరించాలి.

గ్రేవీ ఆధారిత కూరలు, తొందరగా మగ్గే కూరలను తక్కువ నూనెతో చేసుకోవచ్చు. మాంసాహార కూరలు చేసేటప్పుడు అవసరమైనంతే నూనె వాడాలి.

దోశలు చేసేటప్పుడు పెనం మీద చెంచాతో నూనె రాయడానికి బదులు ఒక పెద్ద ఉల్లిపాయను మధ్యకు కోసి దానితో రుద్దితే చాలు. కావాలనుకుంటే దోశమీద బ్రష్‌తో కొద్దిగా నూనె రాసుకోవచ్చు. చపాతీలు కాల్చేటప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాలి.

# అది అపురూప ఘట్టం



ఒకరికి ఒకరు స్ఫూర్తిగా ఎదిగిన నేపథ్యం.
కష్టాన్ని పెట్టుబడిగా పెట్టి... స్వయంకృషితో సాధించిన విజయం.
కానిస్టేబుల్ అయిన గురువుకు... అదే పోలీసు స్టేషన్‌కు ఎస్‌ఐగా వచ్చి అపురూప కానుక ఇచ్చారు ఓ శిష్యురాలు. ఆమే... రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ప్రొబెషన్)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జబీనా బేగం.

ఈ ప్రయాణంలో తనకు ప్రేరణగా నిలిచిన గురువు గురించి... సమస్యలు, సవాళ్లను అధిగమించి అందుకున్న లక్ష్యం గురించి ఆమె 'నవ్య'తో సంభాషించారు.

'సమస్యలు, సవాళ్లు అందరికీ ఎదురవుతాయి. వాటిని తట్టుకొని నిలబడితేనే జీవితం ముందుకు సాగుతుంది. ఈ తత్వం నాకు చిన్నప్పుడే బోధపడింది. అందుకే పేదరికం ప్రతిబంధకంగా మారినా... దాన్ని సాకుగా చూపి వెనకడుగు వేయదలుచుకోలేదు. ఎవరో వచ్చి ఏదో చేస్తారనీ ఎదురుచూడలేదు. నా కాళ్లపై నేను నిలబడాలని నిశ్చయించుకున్నాను. అనుకున్నది సాధించాను. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మక్త వెంకటాపూర్‌లో ఓ నిరుపేద కుటుంబం మాది. మా అమ్మ దౌలత్‌బేగం. నాన్న మహమ్మద్ షరీఫ్. మేం ముగ్గురు సంతానం. అన్నయ్య మహమ్మద్ సలీం, చెల్లెలు ఆఫ్రీన్‌బేగం. ఊళ్లో ఉన్న చిన్న కిరాణా దుకాణం మినహా మాకంటూ మరే ఆధారం లేదు. షాపు మీద వచ్చే కొద్దిపాటి ఆదాయంపైనే మా కుటుంబం అంతా ఆధారపడేది. ఈ పేదరికం నుంచి బయటపడాలంటే నాకున్న ఒకేఒక్క దారి చదువు. ఈ విషయం గ్రహించి, మానకుండా రోజూ బడికి వెళ్లేదాన్ని. ఏడో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను.
ఎనిమిదో తరగతి రాజేంద్రనగర్
క న స్తూ ర్బా



గాంధీ బాలికల విద్యాలయంలో చేరాను. పదో తరగతిలో మంచి మార్కులు రావడంతో... పరిగిలోని ప్రతిభ ప్రైవేటు జూనియర్ కాలేజీవారు ఉచితంగా సీటుతో పాటు స్కాలర్‌షిప్ కూడా ఇచ్చారు. ఇంటర్ తరువాత హైదరాబాద్‌లో డిగ్రీ చదివాను.

**పాఠాలు చెబుతూ...**

వెంకటాపూర్ మారుమూల గ్రామం. చిన్న తండా. అక్కడ కిరాణా దుకాణంపై వచ్చే ఆదాయం ఏ మూలకూ సరిపోయేది కాదు. ఆపై మా చదువులు. అమ్మానాన్నలకు తలకు మించిన భారమైంది. ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడడానికి మా ఊరు వదిలి, హైదరాబాద్ గౌలిదొడ్డికి వచ్చాం. అమ్మానాన్న... ఆ ప్రాంతంలోని రోడ్డు పక్కన చిన్న హోటల్ పెట్టారు. కానీ మా అందరి చదువులకూ ఆ సంపాదన సరిపోయేది కాదు. అమ్మానాన్న మా కోసం ఇంత కష్టపడుతున్నారు. వాళ్ల శ్రమ కొంతైనా తగ్గించాలన్న ఉద్దేశంలో డిగ్రీ అవ్వగానే నార్సింగిలోని రెసిడెన్షియల్ పాఠశాలలో పాఠాలు చెప్పాను. ఆ డబ్బు నా గ్రూప్స్ కోచింగ్‌కు ఉపయోగపడింది.

**ఆ తపనతోనే...**

నా చుట్టూ ఉన్నవారితో పోలిస్తే నాకంటూ ఒక ప్రత్యేకత ఉండాలని కోరుకొంటాను. బడి వయసులో అయినా... చేసే ఉద్యోగంలో అయినా! చదువుకొనే రోజుల్లో నేను స్కూల్ లీడర్‌ని. అంతేకాదు.. టీచర్లు చెప్పే పాఠాలు అర్థంకాని కొందరు తోటి విద్యార్థులకు వివరించి చెప్పేదాన్ని. పాఠ్యాంశాలపై పట్టు సాధించడానికి అది నాకు ఉపయోగపడింది. అన్నిటికీ మించి మా అమ్మకు నాపై నమ్మకం. నేను ఏంచేసినా ముందు అమ్మకు చెబుతాను. అన్నయ్య కూడా ఎంతో సహకారం అందించాడు. వారి ప్రోద్బలంవల్లే కట్టుబాట్లను దాటి నేను లక్ష్యం వైపు వెళ్లగలిగాను.

**స్నేహితుల సహకారం...**

పెళ్లయితే ఆగింది. కానీ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే ఖర్చుతో కూడుకున్నది. అంత డబ్బు సమకూర్చే వెసులుబాటు మా ఇంట్లో లేదు. తినడానికి తిండి కూడా లేని సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నా స్నేహితులు మమత, షహనాజ్ నన్ను ఆదుకున్నారు. ఏడాదిపాటు వాళ్ల ఇళ్లల్లోనే ఉన్నాను. ఓయూలో మరో స్నేహితురాలు అనూష దగ్గర కొన్ని నెలలు ఉన్నాను. తన కార్డు మీదే భోజనం చేసేదాన్ని. తెలిస్తే బాధపడతారని ఈ విషయం ఇవాల్టి వరకు ఇంట్లోవాళ్లకు చెప్పలేదు. అలా మా ఇంటికి వెళ్లకుండా ఏడాదికి పైగా గ్రూప్స్‌కు సన్నద్ధమయ్యాను. ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నది నా పట్టుదల. అయితే పోలీసు కొలువు కోరుకోలేదు. కానీ గత ఏడాది పరీక్షలు రాస్తే ఎస్‌ఐ ఉద్యోగం వచ్చింది. అంతే... మా ఇంట్లోవాళ్ల ఆనందానికి అవధులు లేవు. దీని వెనుక నా పట్టుదల, కృషి మాత్రమే కాదు... మా గురువుగారు ఇంటర్ తరువాత, ఉద్యోగం వచ్చేవరకు నాకు మార్గదర్శనం చేశారు. నా స్నేహితులు నాకు అండగా నిలిచారు. వారందరి ప్రోత్సాహం, సహకారం వల్లే ఇది సాధ్యమైంది. ప్రస్తుతం మా చెల్లెలు కూడా కానిస్టేబుల్‌గా ఎంపికైంది.

ఉద్వేగ క్షణం...

మా గురువు లాల్యానాయక్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎంఏ, బీఎడ్ పూర్తి చేశారు. కొన్నాళ్లు లెక్చరర్‌గా పని చేశారు. కరోనా సమయంలో కళాశాల మూతపడటంతో ఉపాధి కోల్పోయారు. పోటీ పరీక్షలకు సిద్ధమై, 2020లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్నారు. ఇప్పుడు నేను ఏడాది శిక్షణ పూర్తి చేసుకొని అదే పోలీసు స్టేషన్‌కు ఎస్‌ఐ (ప్రొబెషన్)గా వచ్చాను. స్టేషన్‌లోకి అడుగుపెట్టే సమయంలో... ప్రధాన ద్వారం వద్ద కానిస్టేబుల్‌గా మా గురువు నాకు సెల్యూట్ కొట్టినప్పుడు ఎంతో ఉద్వేగానికి లోనయ్యాను. తన శిష్యురాలిని తనకంటే ఉన్నత స్థానంలో చూసి ఆయన మురిసిపోయారు. ఎంతో గర్వపడ్డారు. నా జీవితంలోనే అపురూప ఘట్టం అది. ఇద్దరి నేపథ్యం ఒక్కటే... పేదరికం. దృఢ సంకల్పంతో దాన్ని అధిగమించి అనుకున్నది సాధించాం. నాలాంటి అమ్మాయిలకు చెప్పేది ఒక్కటే... నిబద్ధతతో కష్టపడితే ఏదీ అసాధ్యం కాదు."

# వారి వేదనకు ఉపశమనంగా..

అనస్థీషియాలజిస్టుగా క్యాన్సర్ రోగుల బాధ, వారి బంధువుల వేదన గమనించి తీవ్రంగా కదిలిపోయారు డాక్టర్ మామి పరిజా. వారికి ఉపశమనం కలిగించడానికి ఆమె చేపట్టిన ప్రయత్నం... 800కు పైగా కుటుంబాలకు అండగా నిలిచింది. ఒడిశాకు చెందిన మామి పరిజా సేవా ప్రయాణం గురించి ఆమె మాటల్లోనే...

"డాక్టర్! నా కణితిని తొలగిస్తే ప్రమాదం ఏదైనా ఉంటుందా? ఆపరేషన్ తరువాత అంతా బాగుంటుందా? ఇంకొన్నాళ్ళు బతుకుతానా? నా నొప్పి తగ్గిపోతుందా?... ఆపరేషన్ థియేటర్‌లో రోగులతో, వారి బంధువులతో జరిగే సంభాషణలో
ూ ా క ఁ ు
ఎదురయ్యే ప్రశ్నలివి. వాటికి నా దగ్గర సమాధానం ఉండేది కాదు. ఆ రోగుల పరిస్థితిని తలచుకొని నాకు రాత్రిళ్ళు నిద్రపట్టేది కాదు. వివిధ దశల్లో శస్త్రచికిత్సలు చేయించుకొనే ఆ రోగులు నా కళ్ళ ముందు కదులుతూ ఉండేవారు.

**పదే పదే అదే ఆలోచన...**

మాది ఒడిశాలోని భువనేశ్వర్. అక్కడే వివిధ ఆసుపత్రుల్లో అనస్థీషియాలజిస్టగా పని చేశాను. క్యాన్సర్ రోగులను చూస్తున్నప్పుడు 'వారి బాధను తగ్గించే మార్గం ఏదీ లేదా?' అనే ఆలోచన నా మనసులో పదే పదే తిరుగుతూ ఉండేది. ఆ దిశగా ఒక ఆచరణీయమైన మార్గం కోసం వెతుకుతున్న సమయంలో... నా బాల్య స్నేహితురాలు నమ్రత మా ఆసుపత్రికి వచ్చింది. రోగుల్ని చూసి ఆమె తీవ్రంగా చలించిపోయింది. అప్పుడే నా ఆలోచనలను ఆమెతో పంచుకున్నాను. "దీనికి పరిష్కారం ఏమిటి?" అని అడిగింది తను. "పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన రోగులకు ఎక్కువకాలం ఆసుపత్రుల సంరక్షణలో ఉండే ఆర్థిక స్తోమత ఉండదు. వాళ్ళకు నిపుణుల పర్యవేక్షణలో పెయిన్ మేనేజిమెంట్, ఉపశమన సేవలు అవసరం. ఇళ్ళ దగ్గర అవి లభించడం కష్టం. ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి... ఈ సేవలు అందిస్తే వారికి ఊరటగా ఉంటుంది. కానీ దానికి ఖర్చవుతుంది. మానవ వనరులు కూడా అవసరం అవుతాయి" అని చెప్పాను. "ఈ ఊర్లో నాకు ఒక ఇల్లుంది. సిబ్బంది సంగతి నువ్వు చూసుకుంటానంటే... ఆ ఇంట్లో మనం ఒక కేంద్రాన్ని ప్రారంభించవచ్చు" అంది నమ్రత. అలా 2012లో... కొద్దిమంది రోగులతో మా చిన్న ప్రయత్నం ప్రారంభమయింది. ఈ సంగతి తెలిసి మరికొందరు మిత్రులు మాతో కలిశారు.

**ఆ సంఘటనలు ఆవేదన కలిగించాయి...**

మొదట్లో మా 'పాలియేటివ్ కేర్ సెంటర్'... అవుట్‌పేషెంట్ విభాగంగా పని చేసేది. వచ్చిన రోగులకు కౌన్సెలింగ్ చేసేవాళ్ళం. వ్యాధి నియంత్రణకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికీ, వారి కుటుంబ సభ్యులకు వివరించేవాళ్ళం. నొప్పి నివారణ మందులను పంపిణీ చేసేవాళ్ళం. క్యాన్సర్ తొలిదశలో ఉన్నవారిని నిపుణులు ఉన్న ఆసుపత్రులకు రిఫర్ చేసి, ఆయా యాజమాన్యాల సహకారంతో
చి క ి త ్ స ల క ు
సాయపడేవాళ్ళం. కానీ ఈ క్రమంలో మాకు కొన్ని చేదు అనుభవాలు ఎదురయ్యాయి. అవగాహన లోపం, చికిత్సలు మధ్యలో మానెయ్యడం, శస్త్రచికిత్సల తరువాత తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కొందరు రోగులు మరణించిన సంఘటనలు ఆవేదన కలిగించాయి. దీంతో క్యాన్సర్ బాగా ముదిరిన దశలో ఉన్నవారికి, శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారికి పూర్తిస్థాయిలో ఉపశమన సేవలను అందించడం కోసం... 'అమృతధార ట్రస్ట్' పేరిట ఒక సంస్థను 2019లో ఏర్పాటు చేశాం.

**ఉపశమనం, స్వస్థతే ధ్యేయం...**

ప్రస్తుతం భువనేశ్వర్‌లో మాకు రెండు కేంద్రాలున్నాయి. రోగులు బస



చేయడానికి వసతి ఉంది. డేకేర్ విభాగంలో తీవ్రమైన నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, క్యాన్సర్ గాయాలకు డ్రెస్సింగ్, ఇతర ప్రక్రియలు నిర్వహిస్తున్నాం. మాకు ప్రత్యేకంగా ఒక ఫార్మసీ కూడా ఉంది. మా నర్సులు రోగులకు రోజూ కాల్ చేసి... వారి పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుంటారు. వాటిని ఎప్పటికప్పుడు నమోదు చేస్తారు. రోగులు రాలేని పక్షంలో... మా సిబ్బంది వారి ఇళ్ళకు వెళ్తారు. డేకేర్, హోమ్ విజిట్స్ ద్వారా నొప్పి నిర్వహణ, మందులు వేసుకోవడంలో సహాయం, పరిశుభ్రతను పాటించేలా చేయడం, క్యాన్సర్ విషయంలో ఉన్న అపోహలను, భయాన్ని తొలగించడం, కౌన్సెలింగ్ సేవలను మేము అందిస్తున్నాం. ఇప్పటివరకూ 800కు పైగా కుటుంబాలు మా సాయాన్ని అందుకున్నాయి. మృతి చెందిన రోగుల కుటుంబాలకు కూడా వివిధ మార్గాల్లో సాయం అందేలా చూస్తున్నాం. ట్రస్ట్‌కు అయ్యే ఖర్చు మొత్తాన్ని మా సభ్యుల కుటుంబాలు, స్నేహితులు, శ్రేయోభిలాషుల ద్వారా సమకూర్చుకుంటున్నాం. కిందటి ఏడాది ... ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ చేతుల మీదుగా 'దేవి' పురస్కారం అందుకున్నాను. పలు ఇతర సంస్థల నుంచి కూడా మా సంస్థకు గుర్తింపు లభించింది. రోగులకు ఉపశమనం, స్వస్థత కలిగించాలనే మా సంకల్పాన్ని ఇవన్నీ బలోపేతం చేస్తున్నాయి. ఒడిశా అంతటా, భవిష్యత్తులో ఇతర ప్రాంతాల్లో సమగ్రమైన ఉపశమన చికిత్సను అందించాలన్నది మా లక్ష్యం."

# జంక్ ఫుడ్ మీద మోజు ఎందుకు?

ఉదయం నిద్ర లేవగానే మన రక్తంలోని చక్కెర మోతాదులు తక్కువగా ఉండి, వాటిని స్థిరీకరించడం కోసం శరీరం సమతులాహారాన్ని కోరుకుంటుంది. కాబట్టి శరీరం, చక్కెర లేదా కొవ్వులతో కూడిన ఆహారానికి బదులుగా మాంసకృత్తులు, సంక్లిష్టమైన పిండిపదార్థాలు కలిగిన సమతులాహారాన్ని కోరుకుంటుంది. నిద్రలో ఆకలిని తగ్గించే లెప్టిన్ హార్మోన్ మోతాదు పెరిగి, ఆకలిని ప్రేరేపించే గ్రెలిన్ మోతాదు తగ్గుతుంది. అలాగే నిద్రలో శరీరంలో నీటి శాతం కూడా తగ్గిపోతుంది. దాంతో ఉదయం నిద్ర లేవగానే శరీరంలో నీటి మోతాదును పెంచే పోషకభరిత ఆహారం వైపే మొగ్గు చూపుతూ ఉంటాం. అయితే రాత్రి వేళ రక్తంలో చక్కెర మోతాదులు తగ్గి లేదా భావోద్వేగాలు ప్రేరేపితమమై, జంక్ తినాలనే కోరిక పెరుగుతుంది. జంక్ ఫుడ్ మీదకు మనసు మళ్లకుండా చేయడంలో మన హార్మోన్లు ప్రధాన పాత్ర పోషిస్తూ ఉంటాయి. ఎప్పుడైతే రక్తంలో చక్కెర మోతాదులు అదుపు తప్పుతాయో, నిద్రలేమి, పోషకలోపాలు వేధిస్తాయో, భావోద్వేగాలు అదుపు తప్పి, హార్మోన్లు క్రమం తప్పి, ఆహారం మీద యావ పెరుగుతుంది.

రక్తంలో చక్కెర మోతాదులు తగ్గితే, తక్షణ భర్తీ కోసం శరీరం పరితపిస్తుంది. అలాంటి సందర్భాల్లో అత్యధిక క్యాలరీలతో కూడిన ఆహార పదార్థాలు, పానీయాల వైపు మనసు సాగుతుంది. అవి శీతాల పానీయాలు కావచ్చు. లేదా చక్కెర కలిపిన టీ, కాఫీలూ కావచ్చు. సరిపడా నిద్ర లేనప్పుడు కూడా ఆకలి హార్మోన్ గ్రెలిన్ ఆకలిని విపరీతంగా పెంచేస్తుంది. సాధారణంగా ఉదయం వేళ ఈ హార్మోన్ మోతాదు తక్కువగానే ఉంటుంది. కానీ హార్మోన్ అసమతౌల్య సమస్య ఉన్నవాళ్లలో గ్రెలిన్ మోతాదు పెరిగి ఆకలి పెరుగుతుంది. ఆకలిని పెంచే పోషకలోపాలు, క్యాల్షియం, ప్రొటీన్ లోపాలకు సూచికలు. రాత్రి భోజనం తర్వాత తీపి తినాలనే కోరిక వేధిస్తుంటే, ఆ భోజనంలో సరిపడా పీచు, ప్రొటీన్, సంక్లిష్టమైన పిండిపదార్థాలు లేవని అర్థం. పాలిష్ పట్టిన బియ్యం, మైదాతో తయారైన పదార్థాలు, లేదా బంగాళా దుంపలతో రాత్రి భోజనాన్ని ముగిస్తే, రక్తంలో చక్కెర మోతాదులు అకస్మాత్తుగా పెరిగిపోయి, వెంటనే చక్కెర మోతాదులు అంతే వేగంగా పడిపోతాయి. ఈ పరిస్థితి కూడా తీపి పదార్థాల వైపు ఆకర్షిస్తుంది. ఆకలిని ప్రేరేపించి, మనసును జంక్ దారి పట్టించే పరిస్థితికి దూరంగా ఉండాలంటే పోషకాలు సరిపడా ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి. కంటి నిండా నిద్ర పోవడం కూడా తప్పనిసరి.



# ఝుంకామెరుపుల్

చెవులకు చిట్టి పొట్టి పోగులు ధరించే రోజులు పోయాయి. ఇప్పుడంతా భారీ ఝుంకాల ఫ్యాషనే! పెళ్లిళ్ల సీజన్లో ఇలాంటి భారీ ఝుంకాలకు గిరాకీ ఎక్కువ. కాబట్టి తాజాగా మహిళలను ఆకట్టుకుంటున్న ఈ ఫ్యాషన్ గురించి తెలుసుకుందామా?

దక్షిణ భారత మూలాలు కలిగిన సంప్రదాయ ఆలయ ఆభరణాలైన ఝుంకాలు గుడి గంట ఆకారంలో తయారవుతూ ఉంటాయి. ఆకారంలో పెద్దవిగా, బరువుగా ఉండే ఈ ఆభరణాలు కాలక్రమేణా కొత్త హంగులు అద్దుకుంటూ వినూత్నమైన డిజైన్లతో రూపొందడం మొదలుపెట్టాయి. ప్రారంభంలో దక్షిణ భారత దేశంలోని భరతనాట్య కళాకారిణులు చంప సరాలతో కలిపి వీటిని ధరించడం మొదలుపెట్టారు. ప్రాంతాన్ని బట్టి భిన్నమైన పేర్లను పొందిన ఈ ఆభరణాలను రాజస్థాన్‌లో మీనాకారి ఝుంకాలుగా పిలుస్తూ ఉంటారు. ఆ ప్రాంతంలో ఇవి పూలు, నెమలి డిజైన్లతో రూపొందుతూ ఉంటాయి. బంగారం, వెండి, వజ్రాలతో రూపొందే ఝుంకాలు వేర్వేరు పరిమా ణాలు, డిజైన్లలో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

**వేర్వేరు నమూనాల్లో...**

గుండ్రని, గంటాకారపు, చంద్రాకారపు, శంఖాకార ఝుంకాలు తయారవుతూ ఉంటాయి. వీటిలో పెద్దవీ, చిన్నవీ ఉంటాయి. అయితే ఆకారంలో పెద్దవిగా ఉండే వాటిని అన్ని సందర్భాల్లో ధరించడం వీలు కాదు కాబట్టి వాటిని స్టడ్‌గా, ఝుంకాగా వేర్వేరుగా విడదీసే వీలుండే డిటాచబుల్ నమూనాలు కూడా దొరుకుతున్నాయి. వీటికి మ్యాచ్ అయ్యే చంపసరాలు కూడా అందుబాటులో ఉంటున్నాయి. కాబట్టి పెళ్లిళ్లు లాంటి వేడుకల్లో భారీ ఝుంకాలనూ, రోజువారీ వాడుక కోసం తేలికపాటి ఝుంకాలను ఎంచుకోవచ్చు. మరీ ముఖ్యంగా సంప్రదాయ వేడుకల్లో టెంపుల్ జ్యువెలరీ విభాగానికి చెందిన ఝుంకాలు చాలా బాగుంటాయి.

**నప్పేవాటిని ఎంచుకుని...**

ఝుంకాలు భారీగా ఉన్నప్పుడు మెడలో తేలికపాటి ఆభరణాలు ధరించాలి. మెడలో వేసుకునే నెక్లెస్ లేదా చోకర్ భారీగా ఉన్నప్పుడు తేలికపాటి ఝుంకాలు పెట్టుకోవాలి. అలాగే వస్త్రధారణను బట్టి అందుకు తగిన ఝుంకాలను ఎంచుకుంటూ ఉండాలి. ఇలా వేడుక, సందర్భం, వస్త్రధారణల ఆధారంగా తగిన ఝుంకాలను ధరిస్తే చూపరులను ఇట్టే ఆకట్టుకోవచ్చు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్
శనివారం
15 । ఫిబ్రవరి । 2025

# బిజినెస్

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్.. వరుసగా ఎనిమిదో రోజూ నష్టాలే..




**న్యూఢిల్లీ-నవభూమి:**భారత్ సహా ఇతర దేశాలపై రెసీప్రోకల్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడం ప్రపంచ మార్కెట్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తోంది. వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు భారీగా పతనమవుతున్నాయి. అలాగే విదేశీ సంస్థాగత మదుపర్లు కూడా తమ నిధులను ఉపసంహరించుకుంటున్నారు. డాలర్ విలువ రోజురోజుకూ పెరిగిపోతుండడం కూడా మదుపర్లకు భయాందోళనలను కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో వరుసగా ఎనిమిదో రోజు కూడా సూచీలకు నష్టాలు తప్పలేదు. గురువారం ముగింపు (76, 138)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 250 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 700 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 439 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే చివరి గంటలో కాస్త కోలుకుంది. చివరకు 199 పాయింట్ల నష్టంతో 75, 939 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 800 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 102 పాయింట్ల నష్టంతో 22, 929 వద్ద స్థిరపడింది.




## ఇండియాలో చాట్ జీపీటీ డేటా సెంటర్.. ఎప్పటి నుంచంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇక భారత్ కూడా డేటా సెంటర్‌లకు కేంద్రంగా మారనుంది. ఎందుకంటే ఓపెన్ఏఐ త్వరలో భారతదేశంలో డేటా సెంటర్‌లను స్థాపించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.చాట్ జీపీటీ (తయారీ సంస్థ అయిన ఓపెన్ఏఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భారత్‌లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. దీనివల్ల భారతదేశంలోని వినియోగదారులతో పాటు, దీని పొరుగు దేశాల కోసం కూడా డేటా స్టోర్ చేసుకునే సౌకర్యం ఉంటుందని భావిస్తోంది. ఓపెన్ఏఐ, తన కృత్రిమ మేధస్సు టూల్స్, సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని డేటా సెంటర్‌ల స్థాపనపై ఫోకస్ చేసిందని నిపుణులు అంటున్నారు.దీనిని నిర్వహించడానికి భారతదేశ మార్కెట్ అనువుగా ఉంటుందని, అందుకే పరిగణలోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. సమాచారం ప్రకారం ప్రస్తుతం ఓపెన్ఏఐ కొన్ని డేటా సెంటర్ ఆపరేటర్లతో సంబంధాలు ఏర్పరచుకుంటుందని తెలిసింది. అయితే ఈ ప్రణాళికలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నట్లు ఆయా వర్గాలు చెప్తున్నాయి. ఇది పూర్తి కావాలంటే ఇంకొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది. డేటా సెంటర్‌లు వినియోగదారుల డేటాను సురక్షితంగా నిల్వ, ప్రాసెస్ చేయడం వంటి పలు రకాల మౌలిక సదుపాయాలను నిర్వహిస్తాయి. ఈ క్రమంలో ఓపెన్ఏఐ తన నూతన ప్రణాళికల్లో భారతీయ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి స్థానిక డేటా సెంటర్‌లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది.ఓపెన్ఏఐ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ కృత్రిమ మేధస్సు సంస్థగా గుర్తింపు పొందింది. ఈ క్రమంలో చాట్‌జీపీటీ ఇతర సాధనాలతో పోటీ పడి వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఈ ఆధారిత అనేక టూల్స్ వినియోగదారులకు సహాయపడటానికి, వినియోగాన్ని మెరుగుపరచడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని ఎక్కువగా ఎడ్యుకేషన్, ఆరోగ్య సంరక్షణ, రిటైల్, ఫైనాన్స్ వంటి రంగాలలో ఉపయోగిస్తున్నారు. దీంతో ఇండియాలో ఈ ఆధారిత సాధనాలకు డిమాండ్ క్రమంగా పెరిగింది.ప్రాథమిక అవసరాలు2019లో భారత ప్రభుత్వం "డిజిటల్ ఇండియా" నినాదంతో అనేక రకాల సేవలు అందించడానికి సిద్ధమైంది. అయితే ఈ రంగంలో అభివృద్ధి క్రమంగా జరుగుతున్నప్పటికీ, డేటా ప్రైవసీ, సెక్యూరిటీ సమస్యలు, దేశీయ సమాచార నిబంధనల అమలు వంటి అంశాలు ఓపెన్ఏఐకి సవాలుగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశంలో డేటా సెంటర్‌లు ఏర్పాటు చేయడానికి అవసరాలు పెరిగాయని చెబుతున్నారు నిపుణులు. ఇండియాలో కూడా ప్రధాన డేటా సెంటర్ కేంద్రాలు పనిచేసేందుకు 2022లో ప్రభుత్వం కొత్త "డేటా ప్రైవసీ బిల్లును" ప్రవేశపెట్టింది. ఈ డేటా సెంటర్ విధానాన్ని అమలు చేసే ప్రక్రియలో ఓపెన్ఏఐ, పలు డేటా సెంటర్ కంపెనీలతో కలిసి పనిచేయనున్నట్లు తెలుస్తోంది.

## మళ్లీ పెరిగిన బంగారం, తగ్గిన వెండి.. ఎంతకు చేరాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం వెండి కొనుగోలు చేయాలని చూస్తున్నారా. అయితే ఓసారి ఈ రేట్లు తెలుసుకుని వెళ్లండి. ఎందుకంటే నిన్న తగ్గిన వీటి ధరలు, ఈరోజు మాత్రం పుంజుకున్నాయి. ఉదయం 6.25 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 400 పెరిగి, రూ. 87, 060కి చేరుకుంది.
ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 79, 810 స్థాయికి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 87, 210కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 79, 960కి చేరుకుంది. మరోవైపు హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87, 060కి చేరగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79, 810కి చేరింది.
దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)
ఢిల్లీలో రూ. 79,960, రూ. 87,210
చెన్నైలో రూ. 79, 810, రూ. 87, 060
వడోదరలో రూ. 79,860, రూ. 87,110
ముంబైలో రూ. 79, 810, రూ. 87, 060
విజయవాడలో రూ. 79, 810, రూ. 87, 060
హైదరాబాద్‌లో రూ. 79, 810, రూ. 87, 060
కేరళలో రూ. 79, 810, రూ. 87, 060
బెంగళూరులో రూ. 79, 810, రూ. 87, 060
కోల్‌కతాలో రూ. 79, 810, రూ. 87, 060
పూణేలో రూ. 79, 810, రూ. 87, 060

**వెండి రేట్లు**

మరోవైపు వెండి రేట్లు ఈరోజు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. కిలోకి వంద రూపాయలు తగ్గాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 99,400కు చేరుకుంది. దీంతో హైదరాబాద్, విజయవాడలో కేజీ వెండి రేటు రూ. 106, 900 స్థాయికి చేరుకుంది.

**బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?**

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

## డీలర్ భాగస్వామిగా జయలక్ష్మి మోటార్స్‌ను నియామకం చేసిన ఎంజి సెలక్ట్ హైదరాబాద్‌లో ఆధునిక విలాసవంతమైన ఆటోమోటివ్ రిటైల్‌ను పునర్నిర్వచించడానికి సిద్ధం



**హైదరాబాద్ - నవభూమి:**JSW MG మోటార్ ఇండియా యొక్క ఇటీవల విడుదల చేయబడిన విలాసవంతమైన బ్రాండ్ ఛానల్ MG SELECT, భారతదేశంవ్యాప్తంగా 12 డీలర్ భాగస్వాముల నియామకాన్ని ప్రకటించింది. ఈ డీలర్ భాగస్వాములు విస్తరణ మొదటి దశలో భాగంగా 13 పట్టణాలలో 14MG SELECT,ఎక్స్ పీరియెన్స్ సెంటర్స్ (టచ్ పాయింట్స్) ద్వారా ఆధునిక బయ్యర్స్ కోసం విలాసవంతమైన కారు కొనుగోలు చేసే అనుభవాన్ని పెంచుతుంది. ఇప్పటికే ఉన్నJSW MG మోటార్ ఇండియా డీలర్ నెట్ వర్క్‌లో భాగంగా ఉన్న జయలక్ష్మి మోటార్స్, హైదరాబాద్‌లో MG SELECT,కి ప్రాతినిధ్యంవహించడానికి నియామకం చేయబడింది.ఈ ప్రకటన పై మాట్లాడుతూ, మిలింద్ షా, యాక్టింగ్ హెడ్- MG సెలక్ట్, %JSW MG% మోటార్ ఇండియా, ఇలా అన్నారు, "ఆధునిక విలాసవంతమైన బయ్యర్ల కోసం కూర్చబడిన వ్యక్తిగత అనుభవాలు అందించడానికి %MG SELECT,వారి వినియోగదారు కేంద్రీయ విధానం రూపొందించబడింది. మా కొత్తగా నియామకం చేయబడిన డీలర్ భాగస్వాములు ఈ కలను నిజం చేయడంలో కీలకమైన బాధ్యతవహిస్తారు." భారతదేశంలో జయలక్ష్మి మోటార్స్ ప్రముఖ ఆటోమొబైల్ డీలర్ షిప్ నెట్ వర్క్ గా నిలిచింది. ప్రసిద్ధి చెందిన విలాసవంతమైన ప్రీమియం బ్రాండ్స్ యొక్క శ్రేణిని సూచిస్తోంది. బహుళ పట్టణాలలో శక్తివంతమైన ఉనికి ద్వారా, గ్రూప్ కస్టమర్లకు ప్రాధాన్యత ఇవ్వడానికి, సాటిలేని విక్రయాలు ఆఫ్టర్-సేల్స్ అనుభవానికి పేరు పొందింది. ఆటోమోటివ్ రిటైల్‌ను పునర్నిర్వచించే కలతో స్థాపించబడిన, గ్రూప్ ల్యాండ్ మార్క్ పరిశ్రమలో నమ్మకమైన పేరుగా అభివృద్ధి చెందింది, నిరంతరంగా కారును కొనుగోలు చేయడం యాజమాన్య అనుభవాలను అందిస్తోంది.గౌతమ్ సాయి పి, జయలక్ష్మి మోటార్స్, ఇలా అన్నారు, " JSW MG మోటార్ ఇండియాతో మా భాగస్వామం ఆటోమొబైల్స్‌లో 'అందుబాటులో ఉండే విలాసం' విభాగాన్ని మారుస్తోంది. హైదరాబాద్‌లో MG SELECT, ఉనికిని శక్తివంతం చేస్తూనే ఆధునిక విలాసవంతమైన వినియోగదారుల కోసం కారు కొనుగోలు యాజమాన్య అనుభవాన్ని పెంచడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము."ప్రసిద్ధి చెందిన 12 మంది డీలర్స్ నియామకం MG SELECT, నెట్ వర్క్ కు గణనీయమైన శక్తిని తెచ్చింది. జయలక్ష్మి మోటార్స్ విలాసవంతమైన మార్కెట్ గురించి విస్తృతమైన అవగాహన, కస్టమర్ సర్వీస్ కోసం శక్తివంతమైన పేరుతో ఆటోమోటివ్ రంగంలో విస్తృతమైన అనుభవాన్ని కలిగి ఉంది.MG SELECT అనేది ఆధునిక బయ్యర్లకు 'అందుబాటులో ఉన్న విలాసం', దీనిలో సుస్థిరత, వినూత్నత, పనితనాన్ని మిశ్రమం చేసే కస్టమర్ అనుభవం ఉంది. కస్టమర్లు ఇటీవల విడుదల చేసిన ప్రారంభపు ఉత్పత్తులు MG SELECT- MG సైబర్ స్టర్, వరల్డ్స్ ఫాస్టెస్ట్ MG రోడ్ స్టర్ %MG M9, ద ప్రెసిడెన్షియల్ లిమోసిన్ లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చు.

## టైయర్ IV ఆటోవేర్ ఫౌండేషన్, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకున్న నెక్స్ట్ వేవ్




**న్యూఢిల్లీ-నవభూమి:** నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో ప్రారంభించిన స్కిల్అప్ ఇండియా 4.0 ప్రభావాన్ని మరింతగా పెంచుతూ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో భారతదేశ యువతకు నైపుణ్యాన్ని పెంచడంలో నెక్స్ట్ వేవ్ అగ్రగామిగా ఉంది. అధికారికంగా ప్రపంచంలోనే అతిపెద్ద అటానమస్ వెహికల్ డెవలపర్ సముదాయాన్ని నిర్మించేందుకు జపాన్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన అటానమస్ డ్రైవింగ్ కోసం ప్రపంచంలోని మొట్టమొదటి ఓపెన్-సోర్స్ సాఫ్ట్‌వేర్ వెనుక ఉన్న మార్గదర్శక శక్తి TIER IV, అటానమస్ డ్రైవింగ్ కోసం ప్రపంచంలోని ప్రముఖ ఓపెన్-సోర్స్ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ ఆటోవేర్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.ఈ సంచలనాత్మక భాగస్వామ్యం ప్రపంచ భౌతిక కృత్రిమ మేధస్సు విప్లవంలో భారతదేశాన్ని ముందంజలో ఉంచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వయంప్రతిపత్తి వాహన రంగంలో భారతీయ యువత భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, పాఠ్యాంశాలు, పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించుకుంటారు.వాస్తవ ప్రపంచ భౌతిక వ్యవస్థలతో కృత్రిమ మేధస్సును సమగ్రపరచడం ద్వారా, భౌతిక కృత్రిమ మేధస్సు రవాణా, లాజిస్టిక్స్, ఆరోగ్య సంరక్షణ తయారీ వంటి పరిశ్రమలలో మార్పు తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఈ ప్రయత్నం ఏఐ-ఆధారిత మొబిలిటీ సొల్యూషన్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరించడమే కాకుండా, సామర్థ్యం, భద్రత ఆవిష్కరణలను పెంచే తెలివైన స్వయంప్రతిపత్తి వ్యవస్థలను నిర్మించేందుకు యువ ఆవిష్కర్తలకు ఆచరణాత్మక అనుభవాన్ని, ప్రపంచవ్యాప్తంగా సంబంధిత నైపుణ్యాన్ని అందిస్తుంది. గౌరవనీయులైన వేద్ మణి తివారీ షిన్పేయ్ కాటో , క్రిస్టియన్ జాన్ (ఆటోవేర్ ఫౌండేషన్)ల సమక్షంలో ప్రారంభమైన ఈ ప్రయత్నం నైపుణ్య అంతరాలను తగ్గించడం అటానమస్ వెహికల్ సాంకేతికతల్లో ఆవిష్కరణలకు ఉత్ప్రేరకంగా వ్యవహరించడం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. అటానమస్ వెహికల్ డెవలపర్ సముదాయం భారతదేశ ప్రతిభకు సంబంధించిన సముదాయం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో అటానమస్ వెహికల్ సాంకేతికతపై అవగాహన లేకపోవడం, పరిశ్రమ-విద్యాసంస్థ డిస్‌కనెక్ట్ ఏఐ-ఆధారిత మొబిలిటీ లో ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ శ్రామిక శక్తి అవసరం ఉన్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, భారతదేశం భౌతిక ఏఐ విప్లవానికి నాయకత్వం వహించేందుకు, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేందుకు, పరిశోధనలను ప్రోత్సహించేందుకు, బహుళ రంగాలలో సాంకేతిక పురోగతులను ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సిద్ధంగా ఉంది.తమ భాగస్వామ్యం గురించి కార్యక్రమంలో నెక్స్ట్ వేవ్ వ్యవస్థాపకుడు సీఈఓ రాహుల్ అత్తులూరి మాట్లాడుతూ, "భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృష్టించాలనే మా లక్ష్యంతో సంపూర్ణంగా సరిపోయే ఈ భాగస్వామ్యాన్ని ప్రకటిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. నెక్స్ట్ వేవ్ విస్తృతమైన అప్‌స్కిల్లింగ్ ఫ్రేమ్ వర్క్‌ను TIER IV ఆటోవేర్ అత్యాధునిక ఓపెన్-సోర్స్ టెక్నాలజీతో విలీనం చేయడం ద్వారా, భౌతిక ఆవిష్కరణలలో భారతదేశం స్థానాన్ని మార్చగల మా సామర్థ్యంపై మేము నమ్మకంగా ఉన్నాము" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ ఇంటర్నేషనల్ సీఈఓ వేద మణి తివారీ ఈ భాగస్వామ్యం అందిస్తారు.

## మునుపటి ఫిట్జీ డైరెక్టర్ ఆనంద రామన్ ఫిజిక్స్‌వాలాలో చేరి, హైదరాబాద్ వేదికగా ఉనికి బలోపేతం




**హైదరాబాద్ - నవభూమి:** హైదరాబాద్‌లోని PW విద్యాపీఠ్‌లో తన విద్యా వనరులను బలోపేతం చేసుకునే లక్ష్యంతో విద్యా వేదిక ఫిజిక్స్‌వాలా శ్రీ ఆనంద రామన్‌తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకుంది. శ్రీ ఆనంద రామన్ గారు విద్యార్థులకు రసాయన శాస్త్రాన్ని బోధించడంలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక వేడుక కార్యక్రమంలో ప్రకటించబడిన ఈ విస్తరణ, PW ఎదుగుదల విద్యావిషయక వ్యూహానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం, ఇప్పటికే నగరంలో మాదాపూర్, హబ్సిగూడ కూకట్‌పల్లిలో PW విద్యాపీఠ్ కేంద్రాలు నెలకొల్పబడి ఉన్నాయి.ఈ కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకుని, ఫిజిక్స్‌వాలా వారిచే ఒక ఫ్యాకల్టీ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది, ఇది ఫ్యాకల్టీ సభ్యులను సంఘటితం చేసి తీసుకువచ్చి వారి విద్యావిషయక వ్యూహాలను సమన్వయం చేసుకొని అనువుగా చేయడానికి ఒకచోటకు చేర్చింది. హైదరాబాద్‌లోని వివిధ PW విద్యాపీఠ్ కేంద్రాలలో నమోదు కాబడిన విద్యార్థులకు విద్యను అందించడంలో ఫిజిక్స్‌వాలా యొక్క ధ్యేయాన్ని ఈ కార్యక్రమం ఎత్తి చూపింది.ఈ సందర్భంగా ఫిజిక్స్‌వాలా నుండి ఒక ప్రతినిధి ఇలా అన్నారు, యందు మేము, ప్రతి చిన్నారి కూడా విద్యను అందుకోవడానికి మద్దతు ఇవ్వబడే విద్యావిషయాలను బలోపేతం చేసే ధ్యేయాన్ని కలిగి ఉన్నాము. శ్రీ ఆనంద్ సర్ ఇతర ఫ్యాకల్టీ సభ్యుల అనుభవం హితబోధన విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో మార్గదర్శనం మద్దతు పొందడానికి సహాయపడుతుంది."PW విద్యాపీఠ్ అనేవి టెక్-సక్రియత గల ఆఫ్‌లైన్ కేంద్రాలు, ఇక్కడ విద్యార్థులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల నేతృత్వంలో ముఖా-ముఖీ తరగతులకు హాజరవుతారు. ప్రస్తుతం, ఈ విద్యా ప్లాట్‌ఫామ్ ఇండియా అంతటా 150కి పైగా టెక్-సక్రియతా ఆఫ్‌లైన్ కేంద్రాలను కలిగి ఉంది, ఇవి ఆశాదాయక IIT-JEE NEET విద్యార్థులకు సేవలు అందిస్తున్నాయి.

## ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు.. కష్టపడకుండానే నెలకు రూ.70 వేలు..




**న్యూఢిల్లీ-నవభూమి:**జాబ్ కోసం కంపెనీల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి అలసిపోయారా ? ఇంట్లోనే ఉంటూ స్వయం ఉపాధి పొందే మార్గాలేంటి అని ఆలోచిస్తున్నారా? లేకపోతే ఉద్యోగం వదిలి బిజినెస్ స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారా? ఐతే ఈ ఐడియా మీకోసమే.. చదువుతో పనిలేకుండా ఎలాంటి వారైనా ఈ బిజినెస్ చేయవచ్చు. జస్ట్ ఒకే ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు. నష్టపోతామనే చింతే లేదు. ఏ కష్టమూ చేయకుండా దర్జాగా ఇంట్లో కూర్చునే ప్రతి నెలా రూ.70లు సంపాదించవచ్చు. మీ పనులు మానుకోకుండానే ఈ పని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు. అదెలా అనుకుంటున్నారా ?మనదేశంలో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సొంతంగా ఏటీఎమ్ ఏర్పాటు చేసుకోదు. ఈ బాధ్యతలను ప్రైవేటు కంపెనీల చేతికి అప్పగిస్తుంది. ముఖ్యంగా ఇండియా వన్ ఏటీఎం , ముత్తూట్ ఏటీఎం ఇండిక్యాష్ వంటి సంస్థలు SBI ATM ఫ్రాంచైజీ కాంట్రాక్టులు నడిపిస్తున్నాయి. దేశంలో ఎక్కడైనా ఈ ఫ్రాంచైజీల ఏర్పాటుకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

**రోజుకు కనీసం రూ.2వేల ఆదాయం..**

ఒక్కసారి ఈ ఫ్రాంచైజీ దక్కితే ఏటీఎమ్ నుంచి క్యాష్ డ్రా చేసుకున్న ప్రతిసారీ రూ.8 కమిషన్ వస్తుంది. ఇదే కాక మినీ స్టేట్‌మెంట్ జనరేటింగ్, బ్యాంక్ బ్యాలన్స్ చెకింగ్ లాంటి నాన్ క్యాష్ ట్రాన్సాక్షన్లపై రూ.2 కమిషన్ లభిస్తుంది. మొత్తంగా రోజుకు 300 ట్రాన్సాక్షన్లకు పరిమితి ఉంటుంది. అంటే మీకు ఒక రోజులో కచ్చితంగా రూ.2వేల ఆదాయం వస్తుంది. ఈ ప్రకారం మీరు ప్రతినెలా సుమారు రూ.70 వేలు పైనే సంపాదిస్తారు.
మరి, SBI ATM ఫ్రాంచైజీ ఏర్పాటు చేసేందుకు ఇలా చేయండి..
దరఖాస్తు : ఆసక్తి ఉన్నవారు ముత్తూట్ ఏటీఎం www.muthootatm.com ఇండియా వన్ ఏటీఎం india1atm.in/rent-your-space, టాటా ఇండిక్యాష్ వెబ్‌సైట్ www.indicas h.co.in వంటి వెబ్‌సైట్లలో ఎస్బీఐ ఏటీఎం ఫ్రాంఛైజీకి దరఖాస్తు చేసుకోవచ్చు.
పెట్టుబడి : మీరు కనీసం రూ. 5-6 లక్షలు పెట్టుబడి పెట్టాలి. ఇందులో రూ. 2 లక్షలు సెక్యూరిటీ డిపాజిట్, రూ. 3 లక్షల వర్కింగ్ క్యాపిటల్, ఇతర ఖర్చులు ఉంటాయి.
%ATM% ఇన్‌స్టాలేషన్ ఖర్చులు : ?2-3 లక్షలు
ఫ్రాంచైజీ రుసుము : ?1-2 లక్షలు
సెక్యూరిటీ డిపాజిట్ : 2 లక్షలు
వర్కింగ్ క్యాపిటల్ : 50,000-1 లక్ష
విద్యుత్, నిర్వహణ : నెలకు ?10,000-15,000
SBI ATM ఫ్రాంచైజీ పొందేందుకు పాటించాల్సిన షరతులు..
ATM ఏర్పాటుకు 50-80 చదరపు అడుగుల స్థలం ఉండాలి.
100 మీటర్ల లోపు వేరే బ్యాంకు %ATM% ఉండకూడదు.
24 గంటల విద్యుత్ సరఫరా 1 కిలోవాట్ పవర్ కనెక్షన్ తప్పనిసరి.
ప్రజలు సులువుగా గుర్తించగలిగే ప్రాంతం అయి ఉండాలి.
ఏటీఎం గదికి కాంక్రీట్ సీలింగ్, వీ శాట్ ఇన్‌స్టాల్ కోసం నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ తప్పనిసరి.
అవసరమయ్యే డాక్యుమెంట్లు : ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, పాన్ కార్డ్, ఈ మెయిల్ ఐడీ, ఫోన్ నంబర్, అడ్రస్ ప్రూఫ్ కోసం రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, బ్యాంక్ పాస్‌బుక్, కరెంట్ బిల్లు, ఫోటోలు, జీఎస్టీ నంబర్, ఫైనాన్షియల్ డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలి.
లాభాలు ఇలా :
ప్రతి నగదు లావాదేవీకి రూ. 8
నగదు రహిత లావాదేవీకి రూ. 2
నెలవారీ ఆదాయం రూ. 45,000-రూ.90,000 మధ్య ఉంటుంది.

## గ్లాండ్ ఫార్మా కొనుగోలు రేసులో బ్లాక్‌స్టోన్, వార్‌బర్గ్ పింకస్!



**హైదరాబాద్ - నవభూమి:** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ (జీపీఎల్) యాజమాన్యం మరోసారి చేతులు మారే సూచనలు కనిపిస్తున్నా యి. ఈ కంపెనీ ఈక్విటీలో ప్రస్తుతం చైనా కేంద్రంగా పనిచేసే షాంఘై ఫోసన్ ఫార్మాస్యూటికల్ కంపెనీకి 51 శాతం వాటా ఉంది. ఈ వాటాను కొనుగోలు చేసేందుకు ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు బ్లాక్‌స్టోన్, బ్రూక్‌ఫీల్డ్, వార్‌బర్గ్ పింకస్ చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ డీల్ విలువ 300 కోట్ల డాలర్ల (సుమారు రూ.26,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా.
8 ఏళ్ల క్రితం ఫోసన్ చేతికి: పీవీఎన్ రాజు 1978లో గ్లాండ్ ఫార్మాను ఏర్పాటు చేశారు. కంపెనీ తయారు చేసే జెనరిక్ ఇంజెక్టబుల్స్‌కు భారత్, అమెరికాతో పాటు దాదాపు 90 దేశాల్లో డిమాండ్ ఉంది. సుమారు ఎనిమిదేళ్ల క్రితం చైనా కంపెనీ షాంఘై ఫోసన్ ఫార్మా.. గ్లాండ్ ఫార్మా ఈక్విటీలో 74 శాతం వాటాను కొనుగోలు చేసింది. 2020లో భారత్-చైనా దేశాల సరిహద్దు ఘర్షణ దగ్గరి నుంచి ఫోసన్.. గ్లాండ్ ఫార్మా నుంచి తప్పుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే 23 శాతం వాటాను ఇతరులకు విక్రయించింది. తాజాగా మిగిలిన 51 శాతం వాటాను కూడా విక్రయించేందుకు పీఈ సంస్థలతో చర్చలు జరుపుతోంది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు మోర్గాన్ స్టాన్లీ, యూబీఎస్ ఇందుకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు ఫోసన్ ఫార్మా, జీపీఎల్ నిరాకరిస్తున్నాయి.

## జియో హాట్‌స్టార్ ఓటీటీ ప్రారంభం.. సబ్‌స్క్రిప్షన్ లేకుండానే సినిమాలు, స్పోర్ట్స్

**న్యూఢిల్లీ-నవభూమి:**వయాకామ్ 18, స్టార్ ఇండియా నేతృత్వంలో ఏర్పడిన జియోస్టార్ కొత్తగా OTT ప్లాట్‌ఫాం జియోహాట్‌స్టార్‌ను ప్రారంభించింది. ఈ ప్లాట్‌ఫామ్ జియో సినిమా, డిస్నీం హాట్‌స్టార్‌లను కలిపి వినియోగదారులకు సరికొత్త వినోద అనుభవాన్ని అందించనుంది.
ఎంటర్ టైన్‌మెంట్ ఇండస్ట్రీలోకి మరో కీలక ఓటీటీ ప్లాట్‌ఫాం జియోహాట్‌స్టార్ అడుగుపెట్టింది. ఈ క్రమంలో యూజర్లకు మూడు లక్షల గంటలకుపైగా వినోద కంటెంట్ అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. ఈ ప్లాట్‌ఫామ్ జియో సినిమా, డిస్నీం హాట్‌స్టార్‌లను కలిపి వినోదప్రియులకు కొత్త అనుభవాన్ని అందించనుంది. ఇందులో ప్రత్యక్ష క్రీడా కవరేజి కూడా ఉంటుంది. తద్వారా ఈ ప్లాట్‌ఫామ్ 50 కోట్లకి పైగా వినియోగదారులను ఆకర్షించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. వయాకామ్ 18, స్టార్ ఇండియా మధ్య ఏర్పడిన జాయింట్ వెంచర్ ద్వారా జియోస్టార్ తన కొత్త ప్లాట్‌ఫాం జియోహాట్‌స్టార్‌ను ప్రారంభించింది.ఇష్టమైన షోలు..దీని ప్రారంభం సందర్భంగా జియో హాట్‌స్టార్ ప్లాట్‌ఫాం ప్రతి భారతీయుడికి ప్రీమియం వినోదాన్ని అందించే లక్ష్యంతో రూపొందించబడిందని జియోస్టార్ డిజిటల్ సీఈఓ కిరణ్ మణి అన్నారు. ఈ క్రమంలో వినోదాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేలా చేస్తామన్నారు. ఈ క్రమంలో AI ఆధారిత సిఫార్సులు, 19 భాషలకుపైగా స్ట్రీమింగ్‌ను అందిస్తూ, కంటెంట్‌ను మరింత వినూత్నంగా అందిస్తామని చెప్పారు. జియోహాట్‌స్టార్ కొత్తదనం ఏమిటంటే ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా వినియోగదారులు తమ ఇష్టమైన షోలు, సినిమాలు, లైవ్ స్పోర్ట్స్ ను ఎలాంటి సబ్‌స్క్రిప్షన్ లేకుండా చూసే అవకాశం ఉంటుంది.

**సరికొత్త సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్**

ఈ క్రమంలో అంతరాయాల్లేకుండా వీక్షకుల కోసం %JioHotstar% వివిధ అవసరాలకు అనుగుణంగా ఆకర్షణీయమైన సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను అందిస్తుంది. ఇవి రూ. 149 నుంచి ప్రారంభమవుతాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 | హైదరాబాద్
శనివారం
15 । ఫిబ్రవరి । 2025



# సత్యేంద్ర జైన్ ప్రాసిక్యూషన్‌ను రాష్ట్రపతి అనుమతి కోరిన హోం శాఖ



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ మరింత చిక్కుల్లో పడ్డారు. ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి మంజూరు చేయాలంటూ రాష్ట్రపతిని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరింది. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 218 కింద అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈడీ విచారణలో తగినన్ని సాక్ష్యాలు లభించినట్టు తెలిపింది. హవాలా లావాదేవీల ఆరోపణలపై మనీ లాండరింగ్ కేసు కింద జైన్‌ను 2022 మేలో ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం బెయిలుపై ఉన్న ఆయనపై ఈడీ ఛార్జిషీటు దాఖలు చేసింది.ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణపై జైన్ తదితరులపై సీబీఐ 2017 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2018 డిసెంబర్‌లో ఛార్జిషీటు దాఖలు చేసింది. 2015-17 మంది ఆయన ఆదాయ మార్గాల కంటే 217 శాతం హెచ్చుగా ఆదాయం కలిగి ఉన్నారని, రూ.1.47 కోట్ల అక్రమాస్తులు ఉన్నాయని సీబీఐ ఆ ఛార్జిషీటులో పేర్కొంది. మనీలాండరింగ్ కేసులో సుదీర్ఘ కాలం జైలులో ఉండటంతో సత్యేంద్ర జైన్‌కు సిటీ కోర్టు బెయిలు మంజూరు చేసింది. దీంతో గత ఏడాది అక్టోబర్ 18 ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. రూ.50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించారు. 2022 మేలో జైన్ అరెస్టు కాగా, 2023 మే 26, 2024 మార్చి 18 మధ్య 10 నెలలు మెడికల్ బెయిల్ మినహా తక్కిన కాలమంతా ఆయన జైలులోనే ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సత్యేంద్ర జైన్ బీజేపీ అభ్యర్థి కర్నైల్ సింగ్ చేతిలో 21,000 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

## హీరో విజయ్ దళపతికి వై+ భద్రత.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందంటే?



**చెన్నై- నవభూమి:** తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు, తమిళ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ దళపతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా వై ప్లస్ భద్రతను కల్పించబోతున్నట్లు వివరించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులను కూడా జారీ చేయగా.. అంతా షాక్ అవుతున్నారు. తమిళనాడులో ఎన్నికలు ఏడాది తర్వాత ఉండగా.. ఇప్పుడే ఆయనకు భద్రత ఎందుకు కల్పిస్తుందని ఆలోచిస్తున్నారు. మరి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణం ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.విజయ్ దళపతికి కేంద్ర హోంశాఖ వై ప్లస్ భద్రత కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై 11 మంది సాయుధ గార్డులు షిఫ్టుల వారీగా 24 గంటల పాటు హీరోకు భద్రత కల్పించబోతున్నారు. అసలు హీరోకు భద్రత కల్పించడానికి ప్రధాన కారణం ముప్పు పొంచి ఉండడమే. ఆయన రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పడంతో పాటు.. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చురుకుగా రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఈక్రమంలోనే ఆయనకు ముప్పు పొంచి ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.దీంతో కేంద్ర హోంశాఖ వై ప్లస్ భద్రత కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. వై ప్లస్ భద్రత అంటే నాలుగో అత్యున్నత స్థాయి భద్రత. మొత్తం 11 మంది సిబ్బంది షిఫ్టుల వారీగా 24 గంటల పాటు భద్రత కల్పిస్తారు. వీరిలో ఇద్దరి నుంచి నలుగురు కమాండోలు ఉండగా.. 7 నుంచి 9 మంది పోలీసులు ఉంటారు. అలాగే కాన్వాయ్‌లో ఒకటి లేదా రెండు వాహనాలు కూడా ఉంటాయి. ప్రస్తుతం ఈ పద్ధతిలోనే హీరో విజయ్ దళపతికి భద్రత కల్పించింది సర్కారు.తమిళ స్టార్ హీరో అయిన విజయ్ దళపతి 2024లో రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా అదే ఏడాది తమిళ వెట్రి కజగం అనే పార్టీని కూడా స్థాపించారు. 2026లో తమిళనాడులో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కూడా చేస్తానని వెల్లడించారు. ఈక్రమంలోనే కచ్చితంగా విజయం సాధించాలనే ఉద్దేశంతో పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టారు.ఫిబ్రవరి 13వ తేదీ బుధవారం రోజు ఎన్నికల వ్యూహకర్త, జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్‌తో సమావేశం అయ్యారు. అనేక విషయాలపై చర్చించుకున్న తర్వాత.. విజయ్ దళపతికి ఆయన ఎన్నికల వ్యూహకర్తగా ఉండబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా టీవీకే పార్టీకి ప్రత్యేక సలహాదారుగా కూడా వ్యవహరించబోతున్నట్లు ప్రకటించారు. ఈక్రమంలోనే సర్కారు ముందస్తు జాగ్రత్తగా ఆయనకు వై ప్లస్ భద్రత కల్పించింది.

## అమ్మో.. ర్యాగింగ్ ఇలా కూడా చేస్తారా?.. స్పందించిన ఎన్‌హెచ్ఆర్‌సీ



**న్యూఢిల్లీ-నవభూమి:** కాలేజీల్లో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుంది. అయినా.. దేశంలో ఎక్కడో అక్కడ..ఎప్పుడో అప్పుడు ఏదో ఒక కళాశాలలో ర్యాగింగ్ జరుగుతూనే ఉంది. తాజాగా కేరళలోని కొట్టాయం గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలో జూనియర్ విద్యార్థులను సీనియర్లు ర్యాగింగ్ చేసిన వీడియో మీడియా, సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఈ వీడియోలపై జాతీయ మనవ హక్కుల సంఘం ఆగమేఘాల మీద స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపి 10 రోజుల్లో నివేదిక అందజేయాలంటూ కేరళ పోలీసులను ఆదేశించింది. మరోవైపు ఈ వ్యవహారంలో ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులు రాహుల్ రాజ్, ఎన్ఎస్ జీవా, ఎన్‌పీ వివేక్, రిగిల్ జీత్, శామ్యూల్ జాన్సన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే వీరిని కాలేజీ నుంచి బహిష్కరించామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ వ్యవహారంపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఇంతకీ ఏం జరిగిందంటే..కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతోన్న ఐదుగురు విద్యార్థులు.. మొదటి సంవత్సరం చదువుతోన్న విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ఆ క్రమంలో జూనియర్ విద్యార్థులను మంచాలకు కట్టేసి.. వారిని వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. మరికొన్ని సమయాల్లో జూనియర్ల మెడపై కత్తులతో గాట్లు పెట్టేవారు. అవి గాయాలు కావడంతో.. వాటిపై మంటలు రేపే విధంగా ప్రవర్తించేవారు.

అంతేకాదు.. వారి నుంచి భారీగా నగదు సైతం డిమాండ్ చేస్తున్నారు. ఇక ఆదివారం వచ్చిందంటే చాలు. జూనియర్లు మద్యంతోపాటు బిర్యానీ సైతం సీనియర్లకు కొనిపెట్టల్సిందే. లేకుంటే అంతే సంగతులు. ఈ విధంగా జూనియర్లు.. నానా ఆగచాట్లు పడుతోన్నారు. అలాంటి వేళ.. వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వీడియోలు వైరల్ కావడంతో.. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జాతీయ మానవ హక్కుల సంఘం తనదైన శైలిలో స్పందించింది.ఈ ర్యాగింగ్ ఘటనపై ప్రతిపక్షాలు సైతం స్పందించారు. ర్యాగింగ్ చేసిన వారికి విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐతో సంబంధాలున్నాయంటూ కాంగ్రెస్, యూడీఎఫ్ పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. కేరళ ఉన్నత విద్యా శాఖ మంత్రి ఆర్ బిందు సైతం స్పందించారు. ఈ వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక ర్యాగింగ్‌కు పాల్పడిన నిందితులపై ప్రోహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్‌తోపాటు భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లుపోలీసులు వివరించారు.

## మమతా కులకర్ణి రాజీనామా తిరస్కరణ

**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** కిన్నార్ అఖాడా మహామండలేశ్వర్ పదవికి బాలీవుడ్ నటి మమతా కులకర్ణ చేసిన రాజీనామా తిరస్కరణకు గురైంది. ఇటీవల ఒక వీడియోలో తన రాజీనామాను ఆమె ప్రకటించగా, తాజాగా తన రాజీనామా తిరస్కరణకు గురైనట్టు శుక్రవారంనాడు మరో వీడియోను ఆమె షేర్ చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీ నారాయణ్ త్రిపాఠీ తన రాజీనామాను అంగీకరించ లేదని అందులో తెలిపారు.అఖాడాలో కీలక స్థానమైన మహామండలేశ్వర్ హోదాను 52 ఏళ్ల మమతా కులకర్ణి పొందడంతో సభ్యుల మధ్య వివాదాలు చెలరేగాయి. దీంతో ఆమెపై బహిష్కరణకు వేటు పడింది. ఈ నేపథ్యంలో తాను రాజీనామా చేసినట్టు ఫిబ్రవరి 10న మమతా కులకర్ణి ప్రకటించారు. సన్యాసినిగానే కొనసాగుతానని చెప్పారు.

# సీబీఐ ఆఫీసులో దొంగతనం.. తలుపులు, కిటికీలు, ఫర్నిచర్ సహా అన్నీ లూటీ!



**న్యూఢిల్లీ-నవభూమి:** నేరాలకు పాల్పడే నిందితులను పట్టుకుని కఠిన శిక్షలు అమలయ్యేలా చేసే సీబీఐ అధికారులకే ఆ దొంగలు షాక్ ఇచ్చారు. ముఖ్యంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయంలోనే చోరీకి పాల్పడ్డారు. ఎవరూ ఊహించని విధంగా.. కిటికీలు, తలుపులు, కబోర్డులు, ఫర్నిచర్ సహా ఉన్నదంతా పట్టుకెళ్లిపోయారు. కేవలం భవనం గోడలను మాత్రమే వదిలి పెట్టారు. ఇది చూసిన అధికారులు తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు. ఆపై తేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.త్రిపుర రాజధాని అగర్తలాలోని శ్యామలీ బజార్ క్వార్టర్ కాంప్లెక్సులోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ క్యాంప్ ఆఫీసు గత ఐదు నెలలుగా మూసి ఉంది. అయితే విషయం గుర్తించిన ఎవరో.. దీంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. ముఖ్యంగా తలుపులు, కిటికీలు, కబోర్డులు సహా ఫర్నిచర్ మొత్తాన్ని చోరీ చేశారు. కేవలం భవనం గోడలను మాత్రమే మిగల్చారు. కార్యాలయం మూసి ఉండడంతో ఈ విషయం వెలుగులోకి రాలేదు. కానీ ఫిబ్రవరి 11వ తేదీన సీబీఐ అధికారులు పని నిమిత్తం ఈ కార్యాలయానికి వెళ్లారు.అత్యంత భద్రత కల్గిన ఈ ఆఫీసులోకి వెళ్లగానే షాక్ అయి అలాగే నిల్చుండిపోయారు. ముఖ్యంగా అక్కడ గోడలు తప్ప మరేమీ లేవని గుర్తించి ఆశ్చర్యపోయారు. ఆపై అందులో దొంగలు పడ్డట్లు గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలోనే శ్యామలీ బజార్, ఖేజుర్ బగన్ ప్రాంతాలకు చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి కొన్ని వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు.ముఖ్యంగా నిందితుల వద్ద నుంచి ఎనిమిది స్టీలు బీరువాలు, ఏడు చెక్క కుర్చీలు, నాలుగు ప్లాస్టిక్ కుర్చీలు, నాలుగు కిటికీలు, ఒక గీజర్ వంటి స్వాధీనం చేసుకున్నారు. అయితే తలుపులు వంటివి కూడా చోరీకి గురి కావడంతో.. వాటని గుర్తించే పనిలో పడ్డారు. అయితే సీబీఐ ఆఫీసులో దొంగతనం వెనుక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు.


## వాలెంటైన్స్ డే స్పెషల్.. రూ.389 కే అద్దెకు బాయ్‌ఫ్రెండ్




**బెంగళూరు-నవభూమి:** ఫిబ్రవరి 14వ తేదీ అంటేనే ప్రేమికుల దినోత్సవం అని అందరికీ తెలిసిందే. ఈ 14వ తేదీ కంటే వారం రోజుల ముందు నుంచే రోజురో పేరుతో లవర్స్ అనేక గిఫ్టులు షేర్ చేసుకుంటూ ఉంటారు. ఇక ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా లవర్స్.. పార్కులు, థియేటర్లు, ఇతర ప్రాంతాల్లో తెగ సందడి చేస్తూ ఉంటారు. అయితే బాయ్‌ఫ్రెండ్ లేని యువతులు.. గర్ల్‌ఫ్రెండ్ లేని యువకులు మాత్రం సింగిల్స్‌గా తిరుగుతూ ఉంటారు. అయితే ఇలాంటి వారి కోసం కర్ణాటక రాజధాని బెంగళూరులో ఒక కొత్త ట్రెండ్ నడుస్తోంది. బాయ్‌ఫ్రెండ్ లేని యువతులు.. అద్దెకు బాయ్‌ఫ్రెండ్‌ను తీసుకెళ్లేలా ఒక యాడ్ వైరల్ అవుతోంది. ఇప్పుడు ఆ యాడ్‌కు సంబంధించిన పోస్టర్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బెంగళూరు నగర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఇలాంటి అద్దె బాయ్‌ఫ్రెండ్ పోస్టర్లు కనిపించడం తెగ కలకలం రేపుతోంది. బెంగళూరులోని జయా నగర్, బనశంకరి, బీడీఏ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఈ అద్దె బాయ్‌ఫ్రెండ్ పోస్టర్లు వెలిశాయి. అందులో "రెంట్ ఏ బాయ్‌ఫ్రెండ్" అనే పేరుతో ఈ పోస్టర్లు ఉన్నాయి. వాలంటైన్ డే సందర్భంగా బాయ్‌ఫ్రెండ్ కావాల్సిన వారు అందులో ఉన్న కోడ్‌ను స్కాన్ చేయాలని పేర్కొన్నారు. అందులో ఉన్న కోడ్‌ను స్కాన్ చేస్తే.. ఈ "వాలంటైన్స్ డేకు రెంట్ ఏ బాయ్ ఫ్రెండ్ కోసం స్కాన్ చేయండి" అనే ట్యాగ్‌లైన్ కనిపిస్తోంది. అయితే ఈ రెంట్ ఏ బాయ్‌ఫ్రెండ్ సర్వీస్ కోసం కేవలం రూ.389 చెల్లిస్తే సరిపోతుందని అందులో పేర్కొన్నారు. అందులో ఒక క్యూఆర్ కోడ్ కూడా ఉన్నట్లు ఆ పోస్టర్ చూస్తే తెలుస్తోంది.

అయితే ఇలాంటి పోస్టర్లను చూసిన స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ పోస్టర్లను ఫోటో తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఆ పోస్ట్‌లకు బెంగళూరు పోలీసులను ట్యాగ్ చేసి.. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెంగళూరు నగరంలో ఇలాంటి సంస్కృతిని ప్రోత్సహించకుండా చర్యలు చేపట్టాలని పేర్కొంటున్నారు.అయితే ఇలాంటి ట్రెండ్ విదేశాల్లో నడుస్తోంది. బాయ్‌ఫ్రెండ్స్, గర్ల్‌ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌ను అద్దెకు ఇచ్చే ట్రెండ్ ఉంది. చైనా, జపాన్, థాయిలాండ్ లాంటి దేశాల్లో ఈ అద్దె విధానం నడుస్తోంది. ఇప్పుడు ఈ ట్రెండ్ బెంగళూరుకు పాకడంతో స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా రకరకాల అవసరాల కోసం ఇలా బాయ్‌ఫ్రెండ్స్, గర్ల్‌ఫ్రెండ్స్‌ను రెంట్‌కు తీసుకెళ్లే వారు ఉంటారు. పార్టీలు, ఫంక్షన్లు, జనం గుమిగూడే ప్రాంతాలకు అద్దెకు తీసుకెళ్తూ ఉంటారు. ఇక ఒంటరిగా ఫీల్ అయ్యేవారు కూడా తోడు కోసం ఇలా అద్దెకు బాయ్‌ఫ్రెండ్స్, గర్ల్‌ఫ్రెండ్స్‌ను తీసుకెళ్తారు. అయితే ఇలాంటిది మన దేశంలో జరగడం ఇదేం కొత్త కాదు. 2018లో రెంట్ ఏ బాయ్‌ఫ్రెండ్ పేరుతో ఒక యాప్ మహారాష్ట్ర రాజధాని ముంబైలో అందుబాటులోకి వచ్చింది. అంతేకాకుండా ఈ బాయ్‌ఫ్రెండ్‌ల కోసం పురుషుల నుంచి ఉద్యోగ దరఖాస్తులను స్వీకరించింది. ఈ ఉద్యోగానికి అప్లై చేసుకునే పురుషులకు శారీరక ప్రమాణాలు ఉండాలని పేర్కొంది. ఆ తర్వాత 2022లో కర్ణాటక రాజధాని బెంగళూరులో కూడా ఇలాంటి సర్వీసులు మొదలయ్యాయి.

## ఆలయ ఉత్సవాల్లో ఏనుగుల బీభత్సం.. జనాలను ఎత్తిపడేస్తుండగా ముగ్గురి మృతి..



**కోజికోడ్-నవభూమి:** కేరళలోని కోజికోడ్ జిల్లాలోని మనక్కులంగార ఆలయంలో గురువారం రోజు ఘనంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. అయితే ఈ వేడుకల కోసం మొత్తంగా మూడు ఏనుగులను అక్కడకు తీసుకు రాగా.. అందులో రెండు బీభత్సం సృష్టించాయి. ఆపేందుకు ప్రయత్నించిన జనాలను ఎత్తి పడేశాయి. ఈక్రమంలోనే భయపడిపోయిన భక్తులు పరుగులు పెట్టగా.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 36 మంది గాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కేరళ రాష్ట్రంలో జరిగిన ఓ ఆలయ ఉత్సవాల్లో అపశృతి చోటుచేసుకుంది. గుల్లో జరుగుతున్న జాతర కోసం వందలాది మంది ప్రజలు ఆలయానికి చేరుకున్నారు. అయితే ఈ ఉత్సవాల కోసమే మూడు ఏనుగులను తెప్పించారు ఆలయ నిర్వాహకులు. పూజ సమయంలో ఇందులోని రెండు ఏనుగులు బీభత్సం సృష్టించాయి. మనుషులపైకి దూసుకువెళ్లే ప్రయత్నం చేశాయి. అడ్డుకోబోయిన వారిని ఎత్తి పడేయగా.. అది చూసిన భక్తులు పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట జరగ్గా.. ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా 36 మంది గాయపడ్డారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం.కేరళ రాష్ట్రం కోజికోడ్ జిల్లాలోని కోలియాండి కురువంగడ్‌లో గల మనక్కులంగారా ఆలయంలో గురువారం రోజు జాతర నిర్వహించారు. ఈ ఉత్సవాల కోసం మూడు ఏనుగులను కూడా తీసుకు వచ్చారు ఆలయ నిర్వాహకులు. వీటిని ఆలయంలోని ఓ చోట ఉంచగా.. పూజల నిమిత్తం వందలాది మంది ప్రజలు గుడికి చేరుకున్నారు. ఓవైపు పూజలు జరుగుతుండగానే.. మరోవైపు ఏనుగులు బీభత్సం సృష్టించడం ప్రారంభించాయి. ఒక్కసారిగా పీతాంబరన్, గోకుల్ అనే ఏనుగులు గట్టి గట్టిగా అరుస్తూ.. జనాలపైకి దూసుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాయి.విషయం గుర్తించిన కొందరు జనాలు వాటిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. కానీ అవి మాత్రం మరింతగా రెచ్చిపోయి.. అక్కడున్న వారందరిపై దాడి చేశాయి. ఒక్కొక్కరినీ ఎత్తి పడేశాయి. ఇదంతా చూసిన భక్తులు పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా 36 మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం గుర్తించిన స్థానికులు గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు.ప్రస్తుతం 21 మంది కోయిలాండి తాలూకా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. మరో 14 మంది కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఉన్నారు. అయితే వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. మరోవైపు మృతి చెందిన ముగ్గురిలో 68 ఏళ్ల లీల, 66 సంవత్సరాల రాజన్, 65 ఏళ్ల అమ్ముకుట్టి ఉన్నట్లు తెలిపారు. అయితే వీరి మృతదేహాలను కూడా పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందులో ఏనుగులు జనాలను ఎత్తిపడేయడం చాలా క్లియర్‌గా కనిపిస్తోంది. ఇదంతా ఇలా ఉండగా.. నెల రోజుల క్రితమే కేరళలోని మలప్పురం జిల్లా పుతియంగడి ఉత్సవంలోనూ ఏనుగు బీభత్సం సృష్టించింది. ఆ ఘటనలో 17 మందికి పైగా గాయపడ్డారు.

## 61 ఏళ్ల వయసులో మూడోసారి ప్రేమలో పడ్డ లలిత్ మోదీ.. ఒక్క పోస్టుతోనే సుస్మితా సేన్‌తో బ్రేకప్ కన్ఫార్మ్!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ ముచ్చటగా మూడో సారి ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని నేరుగా ఆయనే సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా తన కొత్త ప్రియురాలిని అందరికీ పరిచయం చేశారు. ఆమెతో కలిసి దిగిన ఎన్నెన్నో ఫొటోలను షేర్ చేస్తూ.. పాతికేళ్ల స్నేహం ప్రేమగా మారిందంటూ చెప్పుకొచ్చారు. అయితే లలిత్ మోదీ చేసిన ఈ ఒక్క పోస్టుతో అతడి కొత్త ప్రియురాలు ఎవరో తెలియడమే కాకుండా.. మాజీ విశ్వ సుందరి సుస్మితా సేన్‌తో బ్రేకప్ విషయం కూడా వెలుగులోకి వచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.మనీలాండరింగ్‌తో పాటు పన్ను ఎగవేత కేసుల్లో ఇరుక్కున్న లలిత్ మోదీ.. 2010లోనే దేశం విడిచి పారిపోయారు. లండన్ వెళ్లిపోయిన అతడు అక్కడే తలదాచుకుంటున్నారు. అయితే 2018లో ఆయన భార్య మిలాన్ క్యాన్సర్‌తో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయారు. అలా కొన్నేళ్ల పాటు ఒంటరిగానే ఉన్న ఈయన మూడేళ్ల క్రితమే ప్రేమలో పడ్డట్లు తెలిపారు. ముఖ్యంగా మాజీ విశ్వసుందరి, బాలీవుడ్ హాట్ బ్యూటీ సుస్మితా సేన్‌తో డేటింగ్ కూడా చేస్తున్నట్లు 2022 జులై నెలలో ప్రకటించారు.తమకింకా పెళ్లి కాలేదని.. కానీ భవిష్యత్తులో చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా ఆమెతో కలిసి దిగిన ఫొటోలను కూడా షేర్ చేశారు. అప్పట్లో ఈ వార్త దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. 59 ఏళ్ల వయసులో ప్రేమ ఏంటని కొందరు విమర్శించగా.. అతడితో హీరోయిన్‌కు ప్రేమేంటని మరికొంత మంది విమర్శించారు. అయితే వీటిపై మాత్రం సుస్మితా సేన్ స్పందించలేరు. కానీ ఓ ఇంటర్వ్యూలో సూటి ప్రశ్న ఎదురు కాగా.. విమర్శలను తాను పట్టించుకోనని.. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను అందరితో పంచుకోనని చెప్పారు.ఈమె మాటలు విన్న వారంతా లలిత్ మోదీకి ఈమె బ్రేకప్ చెప్పేసి ఉంటారని కూడా భావించారు. మరికొంత మంది చాటుగానే వీళ్ల ప్రేమాయణం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. కానీ తాజాగా లలిత్ మోదీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆయన మరోసారి ప్రేమలో పడ్డట్లు చెప్పారు. స్నేహం నుంచి ప్రేమ వరకు వారిద్దరూ కలిసి దిగిన ఫొటోలను ఓ వీడియోగా మలిచి పెట్టారు. దీంతో పాటే ఓ ఎమోషనల్ మెసేజీ రాసుకొచ్చారు.అదృష్టం ఒక్కసారే వస్తుందని అంతా అంటారని.. కానీ తనను మాత్రం రెండుసార్లు అదృష్టం వరించందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల స్నేహం ప్రేమగా మారిందంటూ.. అందరూ ఇలాంటి అనుభూతిని పొందాలని కోరుకుంటున్నట్లు కూడా వెల్లడంచారు. అలాగే ప్రజలందరికీ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు చెప్పారు. కానీ ఇందులో కొత్త ప్రేయసికి సంబంధించిన వివరాలను మాత్రం లలిత్ మోదీ చెప్పలేదు.

## ప్రేమగా పెంచుకున్న పెంపుడు శునకాన్ని వండుకుని తిన్న పెట్రోలింగ్ సిబ్బంది.. తర్వాత ఏమైందంటే?



**చైనా-నవభూమి:** పెంపుడు జంతువులను వాటి యజమానులు ఎంతో ప్రేమగా చూసుకుంటారు. వాటిని తన ఇంట్లో ఒక సభ్యులుగా చూస్తూ ఉంటారు. సాధారణంగా పెంపుడు జంతువు అంటే ఎక్కువగా కుక్కను పెంచుకుంటూ ఉంటారు. దాని ఆలనా పాలనా చూసుకునేందుకు నెలకు భారీగా ఖర్చు చేస్తూ ఉంటారు. దాని భోజనం, వ్యాక్సిన్లు, సబ్బులు, షాంపూలు అంటూ నెలకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సిందే. ఇక ఇంట్లో ఒక వ్యక్తి లాగా ఆ పెంపుడు శునకాన్ని చూసుకుంటారు. ఈ క్రమంలోనే ఎప్పుడైనా ఆ పెంపుడు శునకాలు ప్రమాదవశాత్తు చనిపోతే.. కుటుంబ సభ్యులు చనిపోయినంతగా బాధపడుతూ ఉంటారు. తాజాగా ఓ మహిళ.. తాను పెంచుకుంటున్న పెంపుడు శునకం తప్పిపోయిందని గుర్తించింది. దాన్ని వెతికి పెట్టిన వారికి రూ.5 లక్షల క్యాష్ ప్రైజ్ ఇస్తానని ప్రకటించింది. అయితే ఆ పెంపుడు శునకాన్ని కొందరు వ్యక్తులు వండుకుని తిన్నారని తెలిసి తట్టుకోలేకపోయింది. చైనాలో జరిగిన ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది.


చైనాలోని షెంజెన్ నగరంలో నివసించే ఓ మహిళ.. తాను మాల్దీవులు టూర్‌కు వెళ్తూ.. ప్రేమగా పెంచుకున్న పెంపుడు శునకం "యీ యీ" ను యానిమల్ కేర్ టేకింగ్ సెంటర్‌లో ఉంచింది. అయితే కేర్ సెంటర్ నుంచి తప్పించుకున్న ఆ కుక్క.. హైవే పైకి పరిగెత్తింది. ఈ క్రమంలోనే రోడ్డుపై నుంచి వెళ్లే ఓ కారు ఢీకొట్టి చనిపోయింది. ఆ సమయంలో ఆ హైవేపై పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బంది.. ఆ చనిపోయిన కుక్కను చూశారు. దాన్ని తమ వాహనంలో తీసుకెళ్లి.. వారు ఉండే ప్రాంతానికి తరలించారు. అనంతరం ఆ చనిపోయిన కుక్కను వండుకుని మొత్తం 8 మంది తిన్నారు.

ఇక మాల్దీవులు నుంచి తిరిగి వచ్చిన తర్వాత తన కుక్క తప్పిపోయిందని గుర్తించిన ఆ మహిళ.. తన శునకాన్ని తెచ్చి ఇచ్చిన వారికి 6800 డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 5 లక్షలు ఇస్తానని తెలిపింది. "యీ యీ" తన కుటుంబ సభ్యులతో సమానంగా పెంచుకున్నానని.. దయచేసి దాన్ని వెతికిపెట్టమని కోరింది. అయితే ఆ కుక్క చనిపోయినపుడు.. దాన్ని హైవే పెట్రోలింగ్ సిబ్బంది తీసుకువెళ్లడం చూసిన వారు.. ఈ విషయాన్ని ఆ మహిళకు చెప్పారు. దీంతో సీసీటీవీ ఫుటేజీ చెక్ చేయగా.. అందులో పెట్రోలింగ్ సిబ్బంది కుక్కను తీసుకొని వెళ్లడం కనిపించింది. అనంతరం పెట్రోలింగ్ అధికారులను విచారణ జరపగా.. రోడ్డు పక్కన పడి ఉన్న కుక్కను తీసుకెళ్లిన విషయం నిజమేనని అంగీకరించారు. అది వీధి కుక్క అని భావించామని.. అప్పటికే చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాతే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు.అయితే దాన్ని వండుకుని తిన్నట్లు చెప్పడంతో దాని యజమాని షాక్ అయ్యారు. తాను ఎంతో ఇష్టంగా పెంచుకున్న యీ కుక్క ప్రమాదంలో చనిపోవడం.. దాన్ని వండుకుని తినడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ ఘటన కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇక ఆ కుక్కను తీసుకెళ్లిన ఇద్దరు పెట్రోలింగ్ సిబ్బంది మాత్రం.. తాము అన్ని రకాల రూల్స్ పాటించినట్లు తెలిపారు. ప్రమాదంలో చనిపోయి రోడ్డుపై పడిపోయిన ఆ కుక్క ఫొటో తీసి.. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు. కుక్క చనిపోవడంతోనే.. వండుకొని తిన్నట్లు హైవే అధికారులు చెప్పారు. అయితే చైనాలో కుక్కలు, పిల్లులను వండుకొని తినే విషయంలో నిషేధం విధించిన మొట్టమొదటి నగరం షెంజన్ కావడం.. తాజా ఘటన కూడా అక్కడే జరగడం గమనార్హం.

## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు..

### 18న రాజీవ్ కుమార్ పదవీవిరమణ

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఈనెల 18న రిటైర్ అవుతుడటంతో కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ కమిటీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్‌సభలో విపక్ష నేత హోదాలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఉన్నారు. సీఈసీ, ఈసీ ఎంపికకు సంబందించిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టడానికి ఒకరోజు ముందు సీఈసీ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితుల య్యారు. గత ఏప్రిల్-జూన్‌లో జరిగిన కీలకమైన లోక్‌సభ ఎన్నికలు, దశాబ్దం తరువాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. 2022లో రాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను సైతం నిర్వహించారు. చివరిసారిగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ఇటీవల నిర్వహించారు.రాజీవ్ కుమార్ తన పదవీకాలంలో ప్రతిపక్షాల నుంచి.. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి ఫిర్యాదులు ఎదుర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. ఈవీఎంల వినియోగాన్ని నిలదీశాయి. లైవ్ ఓటింగ్ ట్రెండ్స్ పబ్లిష్ చేయడంలో ఈసీ తీవ్ర జాప్యం చేసిందంటూ హర్యానా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది.



## వాలంటైన్స్ డే స్పెషల్... వీరమల్లు

పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉన్నారు. అయినా మూడు ఏళ్ల క్రితం ప్రారంభించిన 'హరి హర వీరమల్లు' సినిమాను ముగించేందుకు డేట్లు ఇచ్చారు. మరో వారం రోజుల డేట్లతో సినిమా షూటింగ్ పూర్తి అవుతుందని తెలుస్తోంది. ఇటీవల సినిమా నుంచి ఒక పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. కీరవాణి సంగీత సారథ్యంలో రూపొందిన ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. అత్యధిక వ్యూస్ దక్కించుకుని సినిమాపై అంచనాలు పెంచింది. హరి హర వీరమల్లు సినిమాపై అంచనాలు పెంచే విధంగా రెండో పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నేడు వాలంటైన్స్ డే సందర్భంగా కొత్త సాంగ్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరో విజయ్ కు కేటగిరీ సెక్యూరిటీ సినిమాలో పవన్ కళ్యాణ్, హీరోయిన్ నిధి అగర్వాల్ మధ్య 'కొల్లగొట్టినాదిరో..' అంటూ సాగే పాటను ఫిబ్రవరి 24 మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేశారు. ఈ సినిమాకి కీరవాణి సంగీతాన్ని అందించిన నేపథ్యంలో ప్రేక్షకుల్లో ప్రతి పాటపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆస్కార్ అవార్డు సొంతం చేసుకున్న కీరవాణి నుంచి రాబోతున్న పెద్ద ఆల్బం ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా కీరవాణి ఈ సినిమాకి సంగీతాన్ని అందిస్తున్నారు అంటూ యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెబుతున్నారు.





## ఫ్యాన్స్‌కి షాక్ ఇవ్వనున్న జాన్వీ..!

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఇటీవలే టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఎన్టీఆర్‌తో కలిసి నటించిన 'దేవర' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. జాన్వీ కపూర్ కెరీర్‌లో మొదటి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాలీవుడ్‌లో గత ఐదేళు ...గా వరుసగా సినిమాలు చేస్తున్నా ఇప్పటి వరకు కమర్షియల్ సక్సెస్‌ను సొంతం చేసుకోలేక పోయింది. హిందీలో కేవలం సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌లను సైతం ఈ అమ్మడు చేసిన విషయం తెల్సిందే. జాన్వీ కపూర్ కెరీర్ ఆరంభం నుంచి విభిన్న పాత్రలు చేసేందుకు, సొంత ఇమేజ్‌ను పొందేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే మరో వెబ్ సిరీస్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేటగిరీ సెక్యూరిటీ గతంలో హిందీలో వెబ్ సిరీస్‌ను చేసిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ ఈసారి కోలీవుడ్‌లో వెబ్ సిరీస్ చేయబోతుంది. శ్రీదేవి అంటే తమిళ్ ప్రేక్షకుల్లో ఇప్పటికీ చాలా అభిమానం ఉంది. అందుకే చాలా కాలంగా జాన్వీ కపూర్ కోలీవుడ్ ఎంట్రీ కోసం శ్రీదేవి అభిమానులు, తమిళ్ సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు జాన్వీ కపూర్ కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. కానీ అది ఒక వెబ్ సిరీస్‌తో కావడంతో ఫ్యాన్స్ ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కోలీవుడ్ స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా కోలీవుడ్‌లో ఈ అమ్మడు ఎంట్రీ ఇస్తే బాగుంటుంది అని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం విభిన్నమైన వెబ్ సిరీస్‌తో తమిళ్ ఆడియన్స్ ముందుకు వెళ్లబోతుంది. విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న పా రంజిత్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ వెబ్ సిరీస్ రూపొందబోతుంది. అందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అణచివేతకు గురి కాబడ్డ ఒక తెగ గురించిన కథతో పా రంజిత్ వెబ్ సిరీస్‌ను రూపొందించబోతున్నారు. అందుకోసం ఆయన స్క్రిప్ట్ రెడీ చేశారు, ముఖ్య పాత్ర కోసం జాన్వీ కపూర్‌ను సంప్రదించారని, అందుకు ఆమె ఒప్పుకుందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ వెబ్ సిరీస్‌లకు కొత్తేం కాదు. కానీ కోలీవుడ్‌లో జాన్వీ ఎంట్రీ ఒక పక్కా కమర్షియల్ సినిమాతో ఉంటే బాగుండేది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్ షాకింగ్ కామెంట్స్ జాన్వీ కపూర్ కోలీవుడ్‌లో మొదట నటిగా నిరూపించుకుని, ఆ తర్వాత సినిమాలతో తమిళ్ ప్రేక్షకులను అలరిస్తుందేమో చూడాలి. పా రంజిత్ సినిమా అంటే మ్యాటర్ ఉంటుంది అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. అలాంటి పా రంజిత్ వెబ్ సిరీస్‌ను చేస్తున్నాడు అంటే కచ్చితంగా మ్యాటర్ ఎక్కువగానే ఉంటుందని అంతా భావిస్తున్నారు. జాన్వీ కపూర్‌కి నటించడానికి ఎక్కువ స్కోప్ దక్కుతుంది. అందుకే వెబ్ సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వడం వల్ల తనను తాను నిరూపించుకునే అవకాశాలు ఉంటాయి. అదే సమయంలో కమర్షియల్ సినిమాతో కాకుండా ఫ్యాన్స్‌కి షాక్ ఇచ్చే విధంగా డీ గ్లామర్ లుక్‌లో వెబ్ సిరీస్‌లో కనిపించబోతుంది. ముందు ముందు అయినా జాన్వీ కోలీవుడ్‌లో రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేస్తుందేమో చూడాలి.

## ఆ వాలెంటైన్స్ డేను ఎప్పటికీ మర్చిపోలేను: రకుల్




టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ తెలుగులోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసింది. రకుల్ చివరిగా ఇండియన్2 సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆ మూవీలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర చేసిన రకుల్ ప్రస్తుతం తన భర్త నిర్మాణంలో ఓ సినిమాలో నటిస్తోంది. రకుల్ బాలీవుడ్ యాక్టర్ కం ప్రొడ్యూసర్ జాకీ భగ్నానీని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. 2021 నుంచి ప్రేమలో ఉన్న రకుల్, జాకీ గతేడాది ఫిబ్రవరిలో పెళ్లి చేసుకున్నారు. తన లైఫ్‌లో వాలెంటైన్స్‌డే ను మరిచిపోలేనని చెప్తోంది రకుల్ ప్రీత్ సింగ్. 2022లో వచ్చిన కట్ పుతలీ సినిమా టైమ్ నుంచి జాకీకి తనకు ప్రేమ మొదలైందని రకుల్ వెల్లడించింది. కేటగిరీ సెక్యూరిటీ ఆ ఇయర్ లోనే తామిద్దరూ కలిసి మొదటి వాలెంటైన్స్ డే జరుపుకున్నట్టు తెలిపింది రకుల్. ఓ హోటల్లోని గ్రీన్ హౌస్ ఏరియాలో జాకీ క్యాండిల్ లైట్ డిన్నర్ అరేంజ్ చేసి ఓ వైపు గిటారిస్టుల పాటలు వింటుండగా, తన కోసం గులాబీ పూలు, బొకేలు తెచ్చి సర్‌ప్రైజ్ చేశాడని, ఆ వాలెంటైన్స్ డే తనకెప్పటికీ గుర్తుండిపోతుందని రకుల్ తెలిపింది. జాకీ లాంటి భర్త రావడం తన అదృష్టమని, ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉంటాయని, తాను చాలా హైపర్ అని, జాకీ కూల్ అని అందుకే లైఫ్ చాలా బ్యాలెన్స్డ్ గా ఉందని చెప్తున్న రకుల్, ఏ విషయం గురించైనా తామిద్దరం కలిసి ఓపెన్ గా మాట్లాడుకుంటామని, ఒకరినొకరం సపోర్ట్ చేసుకుంటామని, పెళ్లికి ముందు తామెలా ఉన్నామో ఇప్పటికీ అంతే ఉన్నామని చెప్పుకొచ్చింది. భార్యాభర్తల మధ్య స్ట్రాంగ్ రిలేషన్ ఉండాలంటే దానికి నమ్మకం ఎంతో ముఖ్యమని, ఒకరినొకరు పూర్తిగా నమ్మాలని, ఆ నమ్మకమే బంధాన్ని మరింత స్ట్రాంగ్ గా చేస్తుందని చెప్తున్న రకుల్, పార్టనర్‌లో మంచి ఫ్రెండ్ ను చూసుకుంటే ఆ బంధం ఎప్పుడూ బలంగా ఉంటుందని, జీవితం హ్యాపీగా ముందుకెళ్లాలంటే నమ్మకం, స్నేహం, విశ్వాసం ఎంతో ముఖ్యమని చెప్పింది. ఇక పెళ్లి తర్వాత జీవితం గురించి చెప్తూ తన జీవితం పెళ్లయ్యాక మరింత బెటర్ అయిందని, అన్నీ అర్థం చేసుకునే జీవిత భాగస్వామి దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని రకుల్ తెలిపింది.

## మెగా పవర్ స్టార్ కోసం ముగ్గురు క్యూలో!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఎంత బిజీ హీరో అన్నది చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం బుచ్చిబాబుతో తన 16వ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇది పూర్తయిన వెంటనే సుకుమార్ తో 17వ సినిమా మొదలు పెడతాడు. ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రిలీజ్ అవ్వడనికి ఎలా లేదన్నా? మూడేళ్లకు పైగా సమయం పడుతుంది. అయినా చరణ్ కోసం క్యూలో ఉన్న దర్శకులు చాలా మంది ఉన్నారు. చరణ్ ఐదేళ్ల తర్వాత డేట్లు ఇచ్చినా? పర్వాలేదు మేము వెయిట్ చేస్తాం అని కాచుకుని కుర్చున్నారు కొందరు. హీరో విజయ్ కు కేటగిరీ సెక్యూరిటీ అందులో ఈ ముగ్గురు దర్శకులు కాస్త ముందున్నట్లు కనిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ మేకర్ నికిల్ నగేష్ చరణ్ ఇమేజ్ కి తగ్గ ఓ డిఫరెంట్ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట. అది పౌరాణిక నేపథ్యంలో సాగే కథ అని సమాచారం. చరణ్ కి వినిపించాడా? లేదా? అన్నది క్లారిటీ లేదు గానీ..వింటే మాత్రం నో చెప్పకుండా ఒప్పుకుంటాడు అనే కాన్ఫిడెన్స్ తో నిఖిల్ ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే తెలుగు నుంచి హాయ్ నాన్న ఫేం శౌర్యువ్ సెకెండ్ ప్లేస్ లో ఉన్నాడు. హాయ్ నాన్నతో శౌర్యువ్‌కి దర్శకుడిగా మంచి పేరొచ్చింది. ఆ సినిమా కమర్శియల్ గా సక్సస్ అవ్వలేదు గానీ విమర్శకుల ప్రశంసలందు కున్నాడు. ఈ నేపథ్యంలో శౌర్యువ్ కూడా చరణ్ కోసం ఓ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట. చరణ్ పాన్ ఇండిమా ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని సిద్దం చేసిన స్టోరీ అని సన్నిహితుల నుంచి తెలిసింది. అలాగే మరోవైపు ఓ ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ కూడా చరణ్ కోసం వెయిటింగ్ లో ఉన్నాడుట. తమిళ్ లో అతడు పేరున్న డైరెక్టర్ అని గతంలో చరణ్ కూడా తనతో సినిమా చేయమని రిక్వెస్ట్ చేసినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు చరణ్ కోసం తాను కూడా ఓ స్టోరీ సిద్దం చేసి పెట్టాడట. మరి చరణ్ వీళ్ల ముగ్గురిలో ముందుగా ఎవరితో ముందుకెళ్తాడు? అన్నది తర్వాత సంగతి.



## మళ్లీ మాలీవుడ్‌లో కళావతి!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి మాలీవుడ్‌లో కెరీర్ ప్రారంభించి టాలీవుడ్ లో ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ టూ బాలీవుడ్‌కి కూడా వెళ్లింది. ప్రస్తుతం అక్కడా సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌ల్లో కూడా నటిస్తోంది. ఒకానొక దశలో తెలుగులో అవకాశాలకు దూరమవుతోంది అనుకుంటోన్న సమయంలో సిస్టర్ రోల్స్, గెస్ట్ రోల్స్‌కి సైతం సై అని మళ్లీ హీరోయిన్‌గా ఫాంలోకి వచ్చింది. అప్పటి నుంచి కీర్తి కెరీర్ మరింత బిజీగా మారింది. ఈ క్రమంలో అమ్మడు సొంత భాష మాలీవుడ్ కి మాత్రం దూరమైంది. టాలీవుడ్‌లో సినిమాలు చేసినా పేర్లలల్‌గా అప్పుడప్పుడు మాలీవుడ్‌లోనూ సినిమాలు చేసింది కొంత కాలం. అయితే తర్వాత కాలంలో మాలీవుడ్ లో సినిమాలు తగ్గించింది. అమ్మడు అక్కడ సినిమాలు చేసి మూడేళ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా కళావతి అక్కడ కొత్త ప్రాజెక్ట్‌కి సైన్ చేసింది. కేటగిరీ సెక్యూరిటీ ఈ విషయాన్ని నటుడు ఆంటోనీ థామస్ రివీల్ చేసాడు. ప్రస్తుతం ఆంటోని కొన్ని సినిమా షూటింగ్ ల్లో బిజీగా ఉన్నానని, ఈ సినిమాల తర్వాత కీర్తితో ఓ సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఆ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానన్నాడు.


**నూతన, నటీ, నటులు కావలెను**

కోకిల క్రియేషన్స్ బ్యానర్లో నిర్మించబోయే చలనచిత్రంలో నటించుటకు హీరో, హీరోయిన్ పాత్రలకు నూతన నటీనటులు కావలెను.

Kokila Craetions

కోకిల క్రియేషన్స్ లో, ఫోక్ సాంగ్స్, షార్ట్ ఫిల్మ్స్ వెబ్ సిరీస్‌లో, నటించుట కొరకు నూతన నటీనటులు కావలెను. MOVIE

ఆసక్తి కలవారు ఈ క్రింది నంబరు మరియు మెయిల్ ఐడి కి మీ యొక్క వివరాలు ఫోటోలు పంపించగలరు. వాట్సప్ నంబరు : 9246919390
మెయిల్ ఐడి : rk.neega@gmail.com


## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతలకు భారీగా ప్రైజ్ మనీ.. ఎంతో తెలుసా..



**న్యూఢిల్లీ - నవభూమి:** ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం క్రికెట్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఇప్పుడు మరోసారి ఈ టోర్నమెంట్ జరగబోతుంది. ఈసారి ప్రత్యేక విషయం ఏమిటంటే, ఈ టోర్నమెంట్ పాకిస్తాన్‌లో నిర్వహిం చబడనుంది. ఇది పాకిస్తాన్‌కు మొదటిసారి ఆతిథ్యం కావడం విశేషం. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి భారీగా ప్రైజ్ మనీని పెంచింది. ప్రకటన ప్రకారం 2017లో జరిగిన టోర్నమెంట్‌తో పోల్చుకుంటే ఈసారి ప్రైజ్ మనీ 53 శాతం పెరిగింది. ఈ ఏడాది టోర్నమెంట్ గెలిచే జట్టుకు దాదాపు రూ. 19.50 కోట్లు లభిస్తాయని ఐసీసీ తెలిపింది.ప్రైజ్ మనీ వివరాలు..2025 ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి అంచనా వేయబడిన ప్రైజ్ మనీ 6.9 మిలియన్ అమెరికన్ డాలర్లు. అంటే మొత్తంగా దాదాపు రూ. 60 కోట్లని అర్థం. ఫైనల్లో పరాజయం ఎదుర్కొన్న జట్టు కూడా భారీ మొత్తాన్ని అందుకుంటుంది. అంటే రన్నరప్ జట్టు సుమారు 10 కోట్ల రూపాయలు దక్కించుకుం టుంది. అలాగే సెమీ-ఫైనల్స్ నుంచి నిష్క్రమించే జట్లకు సుమారు రూ. 5 కోట్ల ప్రైజ్ మనీ ఇస్తారు.


**గ్రూప్ దశలో జట్లకు ఇచ్చే బహుమతి..**

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లు 2 గ్రూపుల్లో (ప్రతి గ్రూపులో 4 జట్లు) పాల్గొంటాయి. ఇందులో ప్రతి జట్టు కనీసం మూడు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంటుంది. గ్రూప్ దశలో విజయవం తంగా గెలిచే జట్టు ప్రతీ మ్యాచ్‌కు దాదాపు రూ. 30 లక్షల ప్రైజ్ మనీని పొందుతుంది. ఈ నేపథ్యంలో ఐదు, ఆరో స్థానంలో నిలిచే జట్లు కూడా దాదాపు రూ. 3 కోట్ల ప్రైజ్ మనీని పొందుతాయి. అదే సమయంలో ఏడు, 8వ స్థానంలో నిలిచే జట్లకు సుమారు రూ. 1.21 కోట్లు బహుమతిగా ఇస్తారు. అలా ప్రతి జట్టు కనీసం 1 కోటి రూపాయలు ఖచ్చితంగా పొందుతుందని చెప్పవచ్చు.

## ఉమెన్స్ ఐపీఎల్ ప్రారంభం.. ఫస్ట్ మ్యాచ్ ఎవరు గెలుస్తారంటే



**న్యూఢిల్లీ - నవభూమి:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఉత్కంఠ కలిగించే ఐపీఎల్ సీజన్ మళ్లీ రానే వచ్చింది. కానీ ఇది పురుషుల ఐపీఎల్ కాదు. మహిళల ఇండియన్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ ఈ రోజు నుంచి ప్రారంభమవుతోంది. ఈరోజు రాత్రి 7:30 గంటలకు 2025 సీజన్ మొదలవుతుంది. మొదటి మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ మధ్య గుజరాత్‌లోని వడోదర ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది.ఈసారి సీజన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. 2025 సీజన్‌లో మొదట గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు పోటీ పడతాయి. గుజరాత్ జెయింట్స్‌కు ఆష్లీ గార్డనర్ నాయకత్వం వహిస్తుండగా, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు స్మృతి మంధాన కెప్టెన్సీగా ఉన్నారు. రెండు జట్లూ సమర్థమైన ఆటగాళ్లతో సన్నద్ధంగా ఉన్నాయి. ఈ మ్యాచుల్లో భాగంగా ఆయా జట్లలో దేశంతోపాటు విదేశీ క్రీడాకారులు కూడా ఉన్నారు. క్రికెట్ అభిమానులు ఈ మ్యాచులో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఉన్నారు.ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా డిస్నీ హాట్‌స్టార్ ద్వారా చూడవచ్చు. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. వడోదరలో జరగనున్న ఈ మ్యాచ్‌లో వాతావరణం బాగుంటుందని భావిస్తున్నారు. వర్షం పడే అవకాశం లేదు. కానీ రాత్రి సమయంలో స్వల్పంగా చలిగాలులు వీచే అవకాశం ఉంది.



## మహిళల ధనాధన్‌కు వేళాయె..

**వడోదర - నవభూమి:** ఐపిఎల్ తరహాలోనే అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)కు రంగం సిద్ధమైంది. శుక్రవారం నుంచి మార్చి 15 వరకు ఈ మూడో సీజన్ జరుగనుంది. 2023లో తొలిసారి ఆరంభమైన డబ్ల్యూపీఎల్ గత రెండు అంచెల్లో రెండు వేదికలకే పరిమితమైంది. కానీ ఈసారి బెంగళూరు, ముంబైలకు తోడుగా వడోదర, లఖ్‌నవూ కూడా చేరాయి. ఈ నాలుగు పట్టణాల్లో మొత్తంగా 22 మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. ఫైనల్ మ్యాచ్ ముంబైలో ఉంటుంది. ఇక నేటి ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. దేశవాళీ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసేందుకు ఆరంభించిన ఈ లీగ్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు యువ ప్లేయర్లు సిద్ధమవుతున్నారు. విశేషంగా రాణించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మెరిసేందుకు ఈ వేదిక వారికి చక్కటి అవకాశంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ లీగ్ ద్వారానే శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్ జాతీయ జట్టులో చోటు దక్కించుకోగలిగారు. అలాగే విదేశీ క్రికెటర్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోనుండడం కూడా వారికి కలిసివచ్చే అంశం. అయితే స్టార్ ప్లేయర్లు అలీసా హీలీ, సోఫీ మోలినెక్స్, కేట్ క్రాస్ గాయాలతో తాజా సీజన్‌కు దూరమయ్యారు. ఇదిలావుండగా చాలామంది వర్ధమాన ప్లేయర్లు ఈ లీగ్‌లో ఆడుతున్నారని, భారత కెప్టెన్ హోదాలో వారి ప్రదర్శన చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు హర్మన్‌ప్రీత్ తెలిపింది. ఇక ఫామ్ కోల్పోయి జట్టులో స్థానం గల్లంతయిన షఫాలీ వర్మకు ఈ లీగ్ కీలకం కానుంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**